ఈనాడు మహబూబ్‌నగర్

సోమవారం 28 ఆగస్టు 2017 | 16 పేజీలు

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)తో గుత్తేదారులు ఇళ్ల నిర్మాణానికి ముందుకు రావడం లేదు. దీంతో పనులు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 70 శాతానికిపైగా ఇళ్లకు టెండర్ల ప్రక్రియనే పూర్తి కాలేదు. దసరాకు మరో 30 రోజులే సమయం ఉండడంతో లబ్ధిదారులు ఇళ్ల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని 12 నియోజకవర్గాల్లో మహబూబ్‌నగర్ మినహా ఎక్కడా దసరా నాటికి రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో మహబూబ్‌నగర్ జిల్లా ముందుండగా.. నాగర్‌కర్నూలు, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలు వెనకబడ్డాయి.

గుత్తేదారులకు జీఎస్టీ దెబ్బ!

- గిట్టుబాటు లేక టెండర్లకు దూరం
- దగ్గర పడుతున్న గడువు
- ముందుకు సాగని రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులు



మహబూబ్‌నగర్ ఆదర్శనగర్‌లో నిర్మాణం పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లు

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ పట్టణంలో ఇప్పటికే 310 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. జిల్లాలో 1,498 ఇళ్ల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయి. ఇక్కడ మొత్తం 9,617 ఇళ్లను నిర్మించాల్సి ఉంది. నాగర్‌కర్నూలు జిల్లాలో 6,200కుగాను 300 ఇళ్ల పనులకు టెండరు ప్రక్రియ పూర్తయింది. వీటి పనులు ప్రారంభించాల్సి ఉంది. వనపర్తి జిల్లాకు 2,629 ఇళ్లు మంజూరు కాగా.. 45 మాత్రమే ప్రగతిలో ఉన్నాయి. గద్వాల జిల్లాలో 2800కుగాను 70 ఇళ్ల పనులు పురోగతిలో ఉన్నాయి. సుమారు 80 శాతానికిపైగా ఇళ్ల నిర్మాణ పనులు పెండింగులో ఉన్నాయి. దసరా నాటికి లబ్ధిదారులకు రెండు పడకల గదుల ఇళ్లను నిర్మించి ఇస్తామని పాలకుల హామీలు ప్రకటనలుగానే మిగిలిపోయే అవకాశాలు కనపడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం 21,246 ఇళ్లను నిర్మించాల్సి ఉంది.

జీఎస్టీతో నిర్మాణ వ్యయం అధికం కావడమే.. : రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికిగాను ఒక్కింటికి మౌలిక వసతులతో కలిపి రూ.6.35 లక్షలను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఒక హాల్, రెండు పడక గదులు, వంటగది, అనుసంధాన బాత్‌రూంతో ఇంటిని నిర్మించి లబ్ధిదారులకు అందించనుంది. ఇందులో భాగంగా నియోజకవర్గాల వారీగా ప్రభుత్వం టెండర్లను పిలిచింది. గుత్తేదారులు టెండర్లలో పాల్గొనడానికి ఆసక్తి కనబర్చడం లేదు. ఇళ్ల నిర్మాణంలో గిట్టుబాటు కాదని చాలా మంది ముందుకు రావడానికి జంకుతున్నారు. ఇటీవల వస్తు, సేవల పన్ను(జీఎస్‌టీ) ద్వారా ఇంటి నిర్మాణంలో ఉపయోగించే ముడి సరకు ధరలు పెరిగాయి. 5 నుంచి 12 శాతం వరకు ధరలు పెరిగాయి. ఇళ్ల నిర్మాణానికి ముందుకొస్తే నష్టం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు వారు భావిస్తున్నారు. గద్వాల జిల్లాలోనే 355 ఇళ్లకు నాలుగుసార్లు టెండర్లు పిలువగా.. ఒక్కరూ ముందుకు రాలేదు. మిగితా జిల్లాల్లో సైతం రెండు, మూడుసార్లు టెండర్లను పిలిస్తే గుత్తేదారుల నుంచి స్పందన కరవైంది. దీంతో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులపై నీలినీడలు కమ్ముకున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఏడాదికైనా ఇళ్లను నిర్మించి ఇవ్వడం కష్టమే.

గృహనిర్మాణ శాఖ మంత్రి సమీక్షించినా.. : ఉమ్మడి జిల్లాలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మే 19న ఎమ్మెల్యేలు, గృహనిర్మాణ సంస్థ, పంచాయతీరాజ్ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. గుత్తేదారులు ముందుకు రాకపోవడం, స్థలాల సమస్య, ఖర్చు అధికంగా

..మిగతా 3లో



మహబూబ్‌నగర్‌లో ఈనెల 19న భూమిపూజ చేసి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఆగుతూ.. సాగుతూ..

- నత్తనడకన ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయ నిర్మాణాలు
- విజయ దశమికి గృహ ప్రవేశాలు కష్టమే
- ప్రజాప్రతినిధులను కలవడానికి అవస్థ పడుతున్న ప్రజలు

న్యూస్‌టుడే, కలెక్టరేట్

ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్న సంకల్పంతో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి, డివిజన్ కేంద్రాలు, దూరంగా ఉన్న గ్రామీణులకు మండల కేంద్రాలను ఏర్పాటు చేయడంలో సఫలీకృతమైంది. నియోజకవర్గ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే శాసనసభ్యులను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో నియోజకవర్గ కేంద్రాల్లో క్యాంపు కార్యాలయాలు నిర్మించాలని 2015లో శ్రీకారం చుట్టినా ఇప్పటి వరకు ఎక్కడా పనులు పూర్తికాలేదు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో

..మిగతా 3లో



2015లో మహబూబ్‌నగర్‌లో సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేసిన శిలాఫలకం

6లో..

తలాపునే నదులు.. విఘ్నాధిపతికి తిప్పలు

ఈ–పాస్‌కే మస్కా 7..

గురుకులం.. క్రీడలకు నిలయం 8,9లో..

ఉపాధి పనులకు కూలీల కొరత 15లో..



జనరల్ ఆస్పత్రిలో వ్యాధి నిర్ధరణ పరీక్షలు చేస్తున్న దృశ్యం (పాతచిత్రం)

రోగ నిర్ధరణ ఇక కారుచౌక

- నామమాత్రపు రుసుంతో 32 పరీక్షలు
- మరికల్ మండలంలో ప్రయోగాత్మకంగా అమలుకు శ్రీకారం
- నేటి నుంచి సిబ్బందికి శిక్షణ
- వైద్య, ఆరోగ్యశాఖ కసరత్తు

న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

వివిధ రకాల వ్యాధులతో సతమతం అవుతున్న ప్రజలకు ఇక పక్కాగా రోగ నిర్ధరణ పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి. అది కూడా నామమాత్రపు రుసుంతో గ్రామీణ ప్రాంతాల్లోనే వీటి ఫలాలు అందించడానికి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రయోగాత్మకంగా మరికల్ మండలంలో దీన్ని ముందుగా అమలు చేయనున్నారు. దీని కోసం సిబ్బందికి శిక్షణ తరగతులకు శ్రీకారం చుడుతున్నారు.

ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే వ్యాధి నిర్ధరణ పరీక్షలు సరిగా చేయడం లేదు. పరికరాలు సరిగా లేకపోవడం, అధికారులు రసాయనాలను సకాలంలో అందించకపోవడం ఒక సమస్య అయితే.. ఖాళీల సమస్య ప్రధానంగా వేధిస్తోంది. దీంతో గ్రామీణ ప్రజలు వ్యాధి నిర్ధరణ కోసం పట్టణాలకు వస్తున్నారు. దీనికోసం ఒకపక్క రవాణా ఛార్జీలు తడిసి మోపెడు అవుతుండగా.. మరోపక్క ఒకరోజంతా సమయం వృథా అవుతోంది. ఈ నేపథ్యంలో ఓ సంస్థ అతి తక్కువ రుసుంతో 32 రకాల పరీక్షలు నిర్వహించేలా అవసరమైన పరికరాలు ఇవ్వడానికి ముందుకు రావడం గ్రామీణ ప్రజలకు వరంగా మారనుంది. ముందుగా మరికల్ మండలంలోని అయిదు ప్రాంతాలను ఎంపిక చేసి, ఆయా ప్రాంతాల్లోని రోగులకు వ్యాధి నిర్ధరణ పరీక్షలు నిర్వహించనున్నారు.

32 పరీక్షలు ఒకే చోట..: వ్యాధి నిర్ధరణ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు ఇచ్చేందుకు ఓ సంస్థ ముందుకు రావడంతో.. వాటి ద్వారా 32 పరీక్షలు ఒకేచోట చేసేందుకు ఆస్కారం ఉంది. అయితే దీనిని ఇంకా వైద్యాధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించలేదు. మొదటి విడతగా ప్రతి జిల్లాలో

..మిగతా 3లో

ఆర్థిక స్థితిగతుల ఆధారంగా రిజర్వేషన్లు

బాలానగర్, న్యూస్‌టుడే : కులం, మతం కాకుండా ఆర్థిక స్థితిగతుల ఆధారంగా రిజర్వేషన్లను అమలుచేయాలని రెడ్డి జాగృతి రాష్ట్ర కార్యదర్శి మాధవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బాలానగర్ మండలం పెద్దాయపల్లిలో నిర్వహించిన సమావేశంలో బాలానగర్, రాజాపూర్ మండలాలకు చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ రెడ్డి కులస్థులకు విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, స్వయం ఉపాధి రంగాల్లో ప్రభుత్వం సహకారమందించాలని అన్నారు. ప్రభుత్వం రూ. 6 వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అర్హత పరీక్షల్లో కటాఫ్, మార్కులు, వయోపరిమితిలో సడలింపునివ్వాలని అన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యకోసం వెళ్లే విద్యార్థికి రూ. 20 లక్షల వరకు విద్యానిధిని ఏర్పాటు చేయాలన్నారు. పొలం పనుల్లో ప్రమాదవశాత్తు మృత్యువాతపడిన రైతులకు రూ. 5 లక్షల వరకు పరిహారం ఇవ్వాలని అన్నారు. రిజర్వేషన్లు అనుభవిస్తున్న వారంతా నిరుపేదలు కారు, రిజర్వేషన్లు లేనివారంతా ధనవంతులు కారన్న సత్యాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. అనంతరం బాలానగర్, రాజాపూర్ మండలాలకు చెందిన రెడ్డి జాగృతి సంఘాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా కె.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అనంతరెడ్డి, చెన్నారెడ్డి, అల్వాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తంరెడ్డి, కార్యదర్శులుగా నాగిరెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, గౌతంరెడ్డి, కోశాధికారిగా గోపీకాంత్‌రెడ్డి తదితరులను ఎన్నుకొన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, విశ్రాంత డీఎస్పీ సాయరెడ్డి, ఆర్.కోదండరామిరెడ్డి, సాధు వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆదిరమణారెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. బాలానగర్‌లో రెడ్డిజాగృతి భవనానికి 2 వందల గజాల స్థలాన్ని విరాళంగా అందజేస్తున్నట్లు సాధు వెంకట్‌రెడ్డి తెలిపారు.

భూ నిర్వాసితులకు ఎకరాకు రూ. 20లక్షల పరిహారం ఇవ్వాలి

టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లు రవి

బాదేపల్లి, న్యూస్‌టుడే : సాగునీటిని అందించేందుకు చేపట్టే ప్రాజెక్టులకు మేం వ్యతిరేకం కాదని, ప్రాజెక్టుల నిర్మాణానికి భూములను కోల్పోతున్న నిర్వాసితులకు ఎకరానికి రూ. 20 లక్షల చొప్పున పరిహారం ఇప్పించాలని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మల్లు రవి డిమాండ్ చేశారు. ఆదివారం జడ్చర్ల మండలం వల్లూర్, ఉదండాపూర్ గ్రామాల్లో ఆయన పర్యటించి పలువురు రైతులతో మాట్లాడారు. ప్రాజెక్టుల పేరుతో తెరాస ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలు, అన్యాయాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. కేసీఆర్ ఉత్తర తెలంగాణలో ఉన్న మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల పరిధిలో భూములు కోల్పోయిన రైతులకు రూ.12 లక్షలు ఇచ్చారని, హైదరాబాద్‌కు అతి చెరువలో ఉన్న ఉదండాపూర్ గ్రామంలో మాత్రం రూ. 6 లక్షలు ఇవ్వడం విడ్డూరమని అన్నారు. గ్రామస్థులకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేసేందుకు సోమవారం ఉదయం జడ్చర్ల ఎమ్మార్వో కార్యాలయం ముందు అఖిలపక్షం ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టామని, ఈ కార్యక్రమానికి గ్రామస్థులందరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యమాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను గ్రామంలో ఇంటింటికీ తిరిగి గ్రామస్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిత్యానందం, రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ బాలవర్ధన్‌గౌడ్, మీనాజ్, సర్పంచి విజయలక్ష్మి, రామాంజనేయులు, నర్సింహయాదవ్, వల్లూర్, ఉదండాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



వల్లూర్ గ్రామస్థులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మల్లు రవి

సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేయాలి

కొల్లాపూర్ పట్టణం, న్యూస్‌టుడే : సంస్థాగతంగా భాజపాను బలోపేతం చేయడానికి కార్యకర్తలు పనిచేయాలని పార్టీ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరి మంత్రి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నాగం శశిధర్‌రెడ్డి సూచించారు. ఆదివారం కొల్లాపూర్‌లోని కన్యకా పరమేశ్వరీ ఫంక్షన్ హాలులో సాయంత్రం కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలో కమిటీలు ఏర్పాటు చేశారన్నారు. 749 మండల, 25వేల బూత్ కమిటీలు వేశామన్నారు. గ్రామ గ్రామాన కమిటీలు చేస్తున్నామన్నారు. తెలంగాణలో భాజపా అధికారంలోకి వస్తుందన్నారు. కార్యకర్తలు చురుగ్గా క్షేత్ర స్థాయిలో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్, సుందర్‌గౌడు, నరేందర్‌రావు, శేఖర్‌గౌడు, సందురమేష్, కేతూరి నారాయణ, బుడ్డన్న, సారంగి వెంకటేష్, కాశన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర నేత మంత్రి శ్రీనివాస్

కళలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిది

ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ

కందనూలు, న్యూస్‌టుడే : సమాజంలో అంతరించిపోతున్న ప్రజాకళలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు పల్లె నర్సింహ అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ప్రజానాట్య మండలి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పల్లె నర్సింహ మాట్లాడుతూ రాష్ట్రంలో అంతరించిపోతున్న జానపద, యక్షగాన, వీధినాటక జానపద కళలకు కళాకారులు జీవం పోయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కళలను ప్రోత్సహించడానికి ప్రతి జిల్లా కేంద్రంలో ఆడిటోరియాలను ఏర్పాటు చేయాలన్నారు. పేదరికంతో జీవిస్తున్న కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగావకాశాలను కల్పించడంతో పాటు రెండు పడకల గదుల నిర్మాణాలు చేపట్టాలన్నారు. వృద్ధాప్య కళాకారులకు ఫించన్లు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాల్‌నర్సింహ, జిల్లా గౌరవ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా కార్యదర్శి విజయుడు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక హైకోర్టు జడ్జి పూజలు

మక్తల్ : కర్ణాటక హైకోర్టు జడ్జి విజయ్‌కుమార్ దంపతులు ఆదివారం పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయచూరు నుంచి హైదరాబాద్ వెళుతున్న జడ్జి దంపతులు పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త బీమాచార్య, అర్చకులు అరవింద్ ఆలయ సంప్రదాయ ప్రకారం జడ్జికి శాలువా కప్పి సత్కరించారు.

నేటి నుంచి పరిశీలన యాత్ర

నాగర్‌కర్నూల్ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనుల్లో కొనసాగుతున్న జాప్యాన్ని తెలుసుకునేందుకు మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన యాత్ర చేపట్టినట్లు భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్‌రెడ్డి తెలిపారు. సోమవారం రంగారెడ్డి జిల్లా లక్ష్మీదేవిపల్లిలో ప్రారంభమయ్యే ఈ యాత్ర మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలో 29వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు.

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS SERVICES

BUSINESS OFFER

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. సై్క ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 81063 70234.

పేపర్ ప్లేట్స్ టి కాప్స్ గ్లాస్ మీ ఇంటి వద్దనే తయారు చేస్తూ ఆదనంగా సంపాదించండి మిషన్స్ అమ్మకం ముడిసరుకు ఉచిత ట్రాన్స్‌ఫోర్ట్ బైబ్యాక్ అగ్రిమెంట్. పల్లవి పేపర్ ప్లేట్స్. Cell: 91214 16674.

మనం నిత్యం వాడే నిత్యావసర వస్తువులు మనం కొరుకున్న బ్రాండ్స్‌నే మార్కెట్టింగ్ చేస్తూ ఆదాయం కల్పిస్తున్న ఏకైక కంపెనీ సూపర్ మార్కెట్స్. గృహిణిలు, చిరుగ్యోగులు, నిరుద్యోగులు, MLM లీడర్స్, సంప్ర: 7013931125/9908194901.

HEALTH CARE

HEARING AIDS

వినికిడి మిషన్లు, స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంపెక్ల్ ఎదురుగా ✆ 9676804819.

REAL ESTATE

HOUSE FOR SALE

HOUSES FOR SALE
2 BHK Independent Houses @ Shadnagar Municipality
With all developments
Gated Community
Bank Loan available
Contact
7286048945

LAND FOR SALE

9.8 Acres of clear Deed land available in Mahabubnagar main town, Less than 0.5 KM from Collector's office. 60' feet wide road with East facing entrance.2 Acres of slot also can be considered for intersted Parties. Direct Accessibility form main road from East. Cont. 9848636131, 9848623513.Email. tirupatirao.63@gmail.com

0.29 Acres/1400 yards of land available in Mahabubnagar Main Town, less than 0.5 KM form Collectors's Office. 60' feet wide road with East facing entrance. Cont. 9848636131, 9848623513, Email: tirupatirao.63@gmail.com.

3.22 Acres of totally fenced land in Mahabubnagar to Hyderabad Highway (NH167), which is 400mtrs away from main Road at Appannapally/MBNR town. ✆9848623513.

44.37 Acres of Nala converted land in Makthal to Raichur Highway, Which is 10KM's away from Makthal town. ✆9848623513.

0.67 Acres/3400 Yards of land available in Mahabubnagar Main town, Less than 0.5 KM from Collector's office, 60' feet wide road with East facing Entrance, Cont. 9848636131, 9848623513. Email. tirupatirao.63@gmail.com

JOBS

Ajax- FIORI Self Loaders, Operators Required. Call Future Builders, Kompally. 9666705042, 9701092332.

మీజిల్లాలోని కంపెనీలలో వర్కు చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

HYD 5 Star Hotels లో ఫిలీంస్టార్స్ ఫుడ్ సర్వీస్‌కై క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30, రూం + మీల్స్ ఫ్రీ. జీ:12000 - 14500 ✆ 9133033175

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 13 వేలు - 18 వేలు. రూం + మీల్స్ ఫ్రీ. Q: 10th to any P.G. బైక్ సౌకర్యం కలదు. M/F కావలెను. 7330380732/ 7097722976.

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

MBNR నందు ఆటోమోటిక్ కారు వాష్ నందు అనుభవం గల వర్కర్స్ అర్జెంట్‌గా కావలెను. 8639912267, 9440895433

కావలెను. ఈ కింది ఉద్యోగాలకు అర్హత కలిగిన వారు conare@rediffmail.com Apply చేయగలరు. M.Com/B.Com, Tally-ERP 9 తెలిసి Accounting లో అనుభవం కలిగిన వారు PG/Degree మరియు B.Ed కలిగి English లో Report చేయగలిగే సామర్థ్యం కలిగిన వారు మరియు నాణ్యమైన విద్య కోసం పనిచేయుట. 10వ ఆపై చదువు కలిగి అనుభవం కలిగిన Driver\Office Assistant కావలెను.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

హేచరీస్ & బ్రీడింగ్ పౌల్ట్రి ఫామ్‌లో పనిచేయుటకు 2-3 Exp. సూపర్‌వైజర్‌లు కావలెను. Ph: 040-66629542, 9948094902

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

శ్రీరామ మోటార్స్ కల్వకుర్తి నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Salary- ఇన్సెంటీవ్ TA+DA. Qua: 10th ఆ పై. 9705022949, 9010612341

కల్వకుర్తి దుర్గభవాని రెస్టారెంట్ & బార్ నందు పనిచేయుటకు క్యాప్టెన్, వైటర్స్ కావలెను. ఆకర్షనీయమైన జీతం, రూమ్, బోజన సౌకర్యం కలదు. Cont. 9440040595, 9985533499.

ఇఫ్‌కో టోకియో జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ యందు మహబూబ్‌నగర్ ఏరియాలలో పనిచేయుటకు, మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98481 82135, 80741 44324.

కొత్తకోట 7 హిల్స్ హోండా బైక్ షోరూం నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటీవ్‌లు, మెకానిక్‌లు, వాషింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును. 9949158126, 9848919676.

ఆఫీస్ బాయ్ వెంటనే కావలెను. ఆకర్షనీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: నలంద ఆటోస్టాండ్ దగ్గర, మహబూబ్‌నగర్. Cont. 9949765396, 9700783283

FACULTY / TEACHERS

Wanted Lady Teachers to teach Nur-7th E/M All subjects. & experienced Clerk, 1 Mother teacher, Sri Harsha Vidyanikethan, Goud's Colony, I Town, Mbnr. 9700571428, 9154693938.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకాళేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

COLOUR AD

5 Lines - Rs. 230/-
Extra Line - Rs. 45/-

BLACK & WHITE AD

5 Lines - Rs. 195/-
Extra Line - Rs. 40/-
(GST Extra)

CONTACT
9652885847

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఉద్యోగాల భర్తీలో నిబంధనలను ఎత్తేయాలి

బీసీ ఉప ప్రణాళిక సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్



సదస్సులో మాట్లాడుతున్న కిల్లె గోపాల్

కల్వకుర్తి, న్యూస్‌టుడే : రాష్ట్రంలో బీసీ ఉద్యోగాల భర్తీ, పదోన్నతులపై ఉన్న ఆంక్షలను ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని బీసీ ఉప ప్రణాళిక సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో బీసీ ఉప ప్రణాళిక సాధన సమితి డివిజన్ అధ్యక్షుడు రాజేందర్ అధ్యక్షతన ఉద్యోగుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరవాత ప్రధానంగా అన్యాయానికి గురవుతుంది బీసీలే అన్నారు. బీసీల ఓట్లతో అందలమెక్కిన నాయకులు బీసీలను మరచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బీసీ ఉప ప్రణాళికకు ప్రత్యేకంగా నిధులను కేటాయించాలన్నారు. బీసీ ఉప ప్రణాళిక సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమణ మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీకి ప్రకటన జారీ చేయాలన్నారు. ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి బీసీలు ఐక్యంగా ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. అనంతరం బీసీ ఉప ప్రణాళిక సాధన సమితి రాష్ట్ర ఉద్యోగ ఆహ్వాన సంఘ కార్యవర్గం, ఇతర సంఘాలను ఏర్పాటు చేశారు. సమావేశంలో సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏపీమల్లయ్య, వివిధ సంఘాల నాయకులు జంగయ్య, బాలస్వామిగౌడు, సదానందం, వెంకటేశ్వర్లు, గోపాల్, గంగాధర్, మురళి, జగన్‌మోహనాచారి, వెంకటేశ్వర్లు, భీమేశ్వర్, లింగమయ్య, చంద్రశేఖర్, ఉదయ్‌భాస్కర్, సురేష్‌గౌడు, తదితరులు పాల్గొన్నారు.

ఆగుతూ.. సాగుతూ..

(మొదటిపేజీ తరవాయి) పనులు ఆగుతూ.. సాగుతూ.. అన్నట్లు ఉన్నాయి.

ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి 2015లోనే శంకుస్థాపన చేశారు. జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో భవనాల నిర్మాణాలకు గాను గతేడాది ఒక్కోదానికి రూ.కోటి నిధులు కేటాయించారు. ఈ ఏడాది విజయదశమిలోపు నిర్మాణాలు పూర్తి చేసి, గృహ ప్రవేశాలు చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించడం, ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పనులు పూర్తి ఆలస్యం అయ్యాయి. ప్రధానంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోనే పనులు ఇప్పటి వరకు మొదలు పెట్టలేదు.



మక్తల్‌లో పూర్తికాని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ పనులు

ప్రజలకు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో..

ప్రస్తుతం నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేను కలవాలన్నా, వినతి పత్రాలు ఇవ్వాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యేను ఎక్కడ కలవాలో కూడా తెలియని అయోమయంలో ఉన్నారు. సొంత ఇంటి దగ్గర ఇవ్వాలా? అధికారిక కార్యక్రమాల వద్ద ఇవ్వాలా? అన్న సందేహంలో ఉన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండేలా నియోజకవర్గ కేంద్రాల్లో అధికారిక భవనాల నిర్మాణాలకు 2015 జనవరిలో శ్రీకారం చుట్టింది. శాసనసభ సమావేశాల సమయంలోనే ఎమ్మెల్యేలు రాజధానిలో ఉండాలని, మిగిలిన సమయాల్లో నియోజకవర్గంలోనే ఉండాలన్నది ప్రభుత్వ సంకల్పం. ఈ క్యాంపు కార్యాలయ నిర్మాణాలు పూర్తైతే ప్రజలు ఎమ్మెల్యేను కలవడం సులువవుతుంది.

మక్తల్‌లో పురోగతి : మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ స్థలంలో గతేడాది క్యాంపు కార్యాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దంపతులు గతేడాది శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం మొదటి, రెండో అంతస్తు పైకప్పు స్లాబ్‌ల వరకు పనులు పూర్తయ్యాయి. గోడ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇక్కడ తప్ప మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో పనులు పూర్తి మందకొడిగా సాగుతున్నాయి.

వేగంగా నిర్మాణాలు పూర్తి చేస్తాం

ఎమ్మెల్యేల కార్యాలయ భవన నిర్మాణ పనులు స్థల కేటాయింపు, సాంకేతికపరమైన సమస్యల కారణంగా కొంత జాప్యం జరిగింది. మక్తల్ నియోజకవర్గంలో పురోగతిలో ఉంది. దసరా నాటికి పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తాం. దేవరకద్రలో స్థల గుర్తింపు పూర్తి అయ్యింది. మహబూబ్‌నగర్‌లో వెంటనే నిర్మాణ పనులు చేపడతాం. మిగిలిన చోట్ల పనులు వేగవంతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకొంటాం. ఈ ఏడాది డిసెంబరు నాటికి భవనాలను పూర్తి చేసేందుకు కృషి చేస్తాం.

- చిన్న పుల్లాదాస్, ఆర్అండ్‌బీ ఈఈ, మహబూబ్‌నగర్

మిగిలిన చోట్ల ఇదీ పరిస్థితి..

జిల్లా కేంద్రం మహబూబ్‌నగర్‌లో బాదం రామస్వామి ఆడిటోరియం వెనుక నీటిపారుదల శాఖ అతిథి గృహం సమీపంలో క్యాంపు కార్యాలయం నిర్మాణానికి స్థలం గుర్తించారు. ముందుగా సీఎం కేసీఆర్ 2015 జనవరి 18న పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 2016లో ఒకసారి, ఈ నెల 19 మరోసారి భవన నిర్మాణానికి ముగ్గు వేసి ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పనులను ప్రారంభించారు. అయినా ఇప్పటి వరకు కనీసం పిల్లర్లకు గుంతలు కూడా తీయలేదు.

- దేవరకద్రలో ఆర్అండ్‌ అతిథిగృహం ఆవరణలో స్థలం గుర్తింపు మాత్రమే పూర్తి అయ్యింది. ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు.
- జడ్చర్లలో తహశీల్దారు కార్యాలయం వెనుక ఉన్న స్థలంలో క్యాంపు కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. బేస్‌మెంట్ వరకు పనులు పూర్తి అయ్యాయి.
- నారాయణపేటలో అంబేద్కర్ చౌరస్తాలోని పాత తహశీల్దారు కార్యాలయ భవనం కూల్చి ఆ స్థలంలో కట్టేందుకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించారు.

గుత్తేదారులకు జీఎస్టీ దెబ్బ!

(మొదటిపేజీ తరవాయి) ఉండడం.. తదితరపై అంశాలపై చర్చించారు. పంచాయతీ రాజ్, గృహనిర్మాణ సంస్థ అధికారుల నిర్లక్ష్యం వల్లే పనులు ముందుకు సాగడం లేదని ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రి వద్ద బహిరంగంగానే విమర్శించారు. పనులను వేగిరం చేయాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గుత్తేదారులకు ఇసుకను ఉచితంగా అందిస్తామని, సిమెంటు ధరల్లోనూ తగ్గింపు ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో హామీ అమలు కావడం లేదు. మే ప్రారంభంలోనే ఇనుము, సిమెంటు, కంకర, ఇసుక ధరలు అధికంగా ఉన్నాయని, నిర్మాణాలు చేపడితే నష్టపోవాల్సి వస్తుందని గుత్తేదారులు ముందుకు రాలేదు. జులై 1 నుంచి వస్తు, సేవల పన్ను అమల్లోకి వచ్చింది. దీంతో ఒక్కసారిగా ఇనుము, సిమెంటు తదితర నిర్మాణ సామగ్రి ధరలు పెరిగాయి. 5 నుంచి 12 శాతానికి పెరగడంతో నిర్మాణ వ్యయం మరింత భారంగా మారింది. ప్రభుత్వం అందించే రూ.6.35 లక్షలతో ఇళ్లు నిర్మించడం కష్టంగా ఉండడం, బిల్లుల చెల్లింపుల్లోనూ ఇబ్బందులు తలెత్తుతాయని పలువురు గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లడం కత్తి మీద సామే.



వనపర్తి : కర్నెతండాలో నిర్మాణ దశలో రెండు పడక గదుల ఇళ్లు

మహబూబ్‌నగర్ జిల్లాలో ఇదీ పరిస్థితి..

మహబూబ్‌నగర్ జిల్లాలో 2015-16, 2016-17కుగాను మొత్తం 9,617 ఇళ్లను కేటాయించింది. ఇందులో 8,937 ఇళ్లకు పరిపాలనా అనుమతులు వచ్చాయి. 310 ఇళ్లు పూర్తి కాగా.. 1,498 ఇళ్లు పురోగతిలో ఉన్నాయి. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని దివిటిపల్లి, ఆదర్శనగర్‌లో దసరా నాటికి ఇళ్లు పూర్తి చేసుకొని లబ్ధిదారులకు అందించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గంలోని నిజాలాపూర్‌లో 20, జడ్చర్లలోని ఎర్రగుట్ట కాలనీలో 144 ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. మిగితా నియోజకవర్గాల్లో పనులు టెండర్ల దశలోనే ఉన్నాయి.

వనపర్తి జిల్లాలో..

జిల్లాకు 2015-16కుగాను 569 మంజూరయ్యాయి. ఇందులో కేవలం 45 ఇళ్లు మాత్రమే పురోగతిలో ఉన్నాయి. వనపర్తి నియోజకవర్గానికి 240 మంజూరు కాగా.. ఖిల్లాగణపురం మండలం కర్నెతండాలో 25, దేవరకద్ర నియోజకవర్గానికి 80 ఇళ్లు మంజూరు కాగా.. కొత్తకోట మండలంలోని మిరాసిపల్లిలో 20 మాత్రమే నిర్మాణంలో ఉన్నాయి. మక్తల్ నియోజకవర్గానికి 80, వనపర్తి పురపాలక సంఘానికి 160 ఇళ్లు మంజూరు కాగా.. అవి టెండర్ల ప్రక్రియలోనే ఉన్నాయి. జిల్లాకు 2016-17కుగాను 2060 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో ఎలాంటి పురోగతి లేదు.

నాగర్‌కర్నూలు జిల్లాలో..

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు ఒక్కోదానికి (2015-16లో 400, 2016-17లో 1000) 1400 చొప్పున 5600 ఇళ్లు మంజూరయ్యాయి. నాగర్‌కర్నూలుకు అదనంగా మరో 600 ఇళ్ల నిర్మాణానికి అనుమతి లభించింది. మొత్తం 6,200 ఇళ్లను నిర్మించాల్సి ఉంది. ఇందులో 607 ఇళ్లకు టెండర్ ప్రక్రియ పూర్తయింది. నాగర్‌కర్నూలు, ఇంద్రకల్, పెద్దముద్దునూరు, కొల్లాపూరులో ఈ ఇళ్ల నిర్మాణానికి పనులు ప్రారంభమయ్యాయి. ఇవీ ప్రారంభ దశలోనే ఉన్నాయి. జిల్లాలో గుత్తేదారులు పనులు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. నాగర్‌కర్నూలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవడంతో 192 ఇళ్ల నిర్మాణానికి సన్నహాలు ప్రారంభమయ్యాయి.

గద్వాల జిల్లాలో..

జిల్లాలో 2015-16, 2016-17కుగాను 2800 ఇళ్లకు అనుమతి వచ్చింది. అలంపూర్ నియోజకవర్గంలో 180, గద్వాల నియోజకవర్గంలో 220 ఇళ్లకు టెండర్లకు పిలువగా.. 45 ఇళ్ల నిర్మాణానికి గుత్తేదారులు ముందుకొచ్చారు. మిగితా 355 ఇళ్ల నిర్మాణానికి నాలుగుసార్లు టెండర్లు పిలిచిన ఒక్కరూ రాలేదు. ఇక్కడా గుత్తేదారులు రెండు పడకల గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి ఆసక్తి చూపడం లేదు. మిగితావి టెండర్ల ఆహ్వాన దశలోనే ఉన్నాయి. ఈ పథకం అమలు లక్ష్యం మేర కనపడడం లేదు.

టెండర్లు పిలుస్తున్నాం..

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులు ముందుకు సాగుతున్నాయి. కొన్నిచోట్ల గుత్తేదారులు ముందుకొచ్చి పనులు చేపడుతున్నారు. మరికొన్ని చోట్ల ఇబ్బందులు వస్తున్నాయి. మళ్లీ టెండర్లను పిలుస్తాం. పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం.

- రఘు, ఎస్ఈ, పంచాయతీరాజ్

జీఎస్టీ ప్రకారం టెండర్లు అడుగుతున్నారు..

మహబూబ్‌నగర్‌లోని ఆదర్శనగర్, దివిటిపల్లిలో ఇళ్ల నిర్మాణ ప్రక్రియ పూర్తవుతోంది. విద్యుత్తు, నీటి కనెక్షన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. మిగితా నియోజకవర్గాల్లో గుత్తేదారులు ముందుకు రావడం లేదు. జీఎస్టీ అమల్లోకి రావడంతో నిర్మాణ సామగ్రికి ధరలు పెరిగాయి. దీంతో మళ్లీ నిర్మాణ వ్యయాన్ని పెంచి టెండర్లు వేయాలని అడుగుతున్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ముందుకు వెళతాం.

- రమణారావు, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ పీడీ

రోగ నిర్ధరణ ఇక కారుచౌక

(మొదటిపేజీ తరవాయి) అయిదు చోట్ల పరికరాలు ఇచ్చేందుకు సంస్థ అంగీకారం తెలపడంతో ముందుగా అధికారులు మరికల్ మండలాన్ని ఎంపిక చేసుకొని, ప్రయోగాత్మకంగా చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఎంపిక చేసిన అయిదు ప్రాంతాల్లో 500 మందికి ఉచితంగా వ్యాధి నిర్ధరణ పరీక్షలు చేసేందుకు సంస్థ అంగీకారం తెలిపింది. అక్కడ వచ్చిన ఫలితాల ఆధారంగా దీన్ని కొనసాగించాలా? లేదా? అన్నది జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఓ నిర్ణయానికి వస్తారు.

పనితీరు సరిగ్గా ఉంటే..: వ్యాధి నిర్ధరణ పరీక్షల కోసం ఇస్తున్న పరికరాలు బాగుంటే.. పరీక్ష ఫలితాలు పక్కాగా ఉంటే జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ముందుగా వాటి పనితీరుపై సమగ్ర అధ్యయనం చేయాలని కలెక్టర్ రొనాల్డ్ రోస్ వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొదట వీటి నిర్వహణ, ఆర్థిక పరంగా అయ్యే ఖర్చులపై అధికారులు అధ్యయనం చేస్తారు. ఆ తర్వాత నామమాత్రపు రుసుంతో రోగులకు వ్యాధి నిర్ధరణ పరీక్షలు చేస్తారు. రక్తం గ్రూప్, హిమోగ్లోబిన్ శాతం, ఈసీజీ, మధుమేహం, టైఫాయిడ్, 2డీ తదితర 32 రకాల పరీక్షలు చేసేందుకు అవకాశం ఉంది. ఇవి చక్కగా పనిచేస్తే.. ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులు పూర్తి చేసిన నిరుద్యోగులకు వీటి నిర్వహణ బాధ్యతలు ఇవ్వాలని అధికారులు భావిస్తున్నారు. రోగుల నుంచి ఈ పరీక్షల కోసం రూ.15 నుంచి రూ.60 వరకు రుసుం తీసుకోవాలని అధికారులు యోచిస్తున్నారు. అయితే పరీక్షలు జరుగుతున్న తీరు, దానికి అవసరం అయిన పరికరాలు, రసాయనాల కొనుగోలుకు అయ్యే ఖర్చును బట్టి తరవాత రుసుం నిర్ణయిస్తారు. తక్కువ ధరకు గ్రామీణ ప్రాంతాల్లోనే రోగులకు వ్యాధి నిర్ధరణ చేయడంతోపాటు.. నిరుద్యోగులకు సైతం ఉపాధి లభించే అవకాశం ఉంది.

శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయం..: మరికల్ మండలంలో ప్రయోగత్మకంగా అమలు చేయాలనుకుంటున్న అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు నలుగురు నాలుగు ల్యాబ్ టెక్నిషియన్‌లు, ఆరు మంది ఆశ కార్యకర్తలను ఎంపిక చేశారు. సోమ, మంగళవారంలో మరికల్ ప్రాంతంలోనే శిక్షణలు ఇవ్వనున్నారు. కంపెని నుంచి ప్రతినిధులు వచ్చి సిబ్బందికి ఇచ్చే పరికరాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తారు. అనంతరం వాటి పనితీరు, పరీక్షలు చేయాల్సిన విధానల గురించి వివరించనున్నారు. శిక్షణ పూర్తి అయిన వెంటనే పరీక్షలను క్షేత్రస్థాయిలో ప్రారంభించేందుకు అవకాశం ఉంది.



పక్కాగా పరీక్షలు..: మరికల్ మండలంలో రోగ నిర్ధరణ పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు ఇచ్చేందుకు కంపెనీ ముందుకు వచ్చింది. వాటి పనితీరు, పరీక్షలు చేయాల్సిన విధానాలపై ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వనున్నాం. అనంతరం వాటి ద్వారా పరీక్షలు నిర్వహిస్తాం. పరికరాల పనితీరు బాగుంటే రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఇవే పరికరాలను వినియోగించాలని భావిస్తున్నాం. వీటి నిర్వహణ బాధ్యతలను నిరుద్యోగులైన ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర కోర్సులు చేసిన వారికి ఇవ్వాలని ఉన్నతాధికారులు యోచిస్తున్నారు.

- డా.హరిశ్చంద్రారెడ్డి, డీఎంహెచ్‌వో.

కొడంగల్

రోడ్లపై ధాన్యం కుప్పలు వేస్తే కఠిన చర్యలు

దౌల్తాబాద్: మండలంలోని తారు రహదారులపై రైతులు పెసర, మినుముల పంట కుప్పలు నిల్వ చేయడం సరికాదని ఎస్సై చంద్రశేఖర్ హెచ్చరించారు. రాత్రివేళల్లో వాహనాలు వేగంతో రావడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. రహదారులపై నిల్వ ఉంచిన ధాన్యం కుప్పలు, ధాన్యం నూర్పిడి తరువాత వచ్చే వ్యర్థ పదార్థాలను తొలగించాలని లేకుంటే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

కాలనీలో నడవలేం... కాలువల్లేక అవస్థలు

రాకపోకలకు ఇక్కట్లు



రోడ్డుపై పారుతున్న మురుగు

హకీంపేట్ కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: మురుగు కాలువలు లేక మురుగు రోడ్లపై పారుతుందని రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని హకీంపేట్ గ్రామస్థులు అంటున్నారు. ఇళ్ళ నుంచి వచ్చే నీరు రోడ్లపై నిలుస్తుందని, దీంతో జుగుప్సగా ఉందని వాపోతున్నారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు తోడవడంతో దుర్వాసన వస్తోందన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే కాలువలు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వర్షం వస్తే చాలు...

కొడంగల్ పట్టణం: పట్టణంలోని కార్గిల్ కాలనీలో చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డు మొత్తం బురదమయంగా మారి నడవటానికి వీలులేని దుస్థితి ఉంటోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బస్టాండ్‌ముందున్న మంచినీటి ట్యాంకు చుట్టూ పరిసరాలు బురదమయంగా మారి తీవ్ర దుర్గంధం వస్తోందని కాలనీ వాసులు తెలిపారు. నిత్యం ట్యాంకు చుట్టు పక్కల పందులు, కుక్కలు పదుల సంఖ్యలో ఉంటున్నాయని తెలిపారు. తాగునీరు మొత్తం కలుషిత మయ్యే పరిస్థితి ఉందని ఆ నీటిని తాగితే వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని అందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కార్గిల్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరతున్నారు.



కార్గిల్ కాలనీలో నడవటానికి వీలులేని దుస్థితి



వాటార్ ట్యాంకు చుట్టూ నెలకొన్న అపరిశుభ్రత

అసంపూర్తిగా కమ్యూనిటీ భవనం

కొడంగల్, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణం చేసిన కమ్యూనిటీ భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. గ్రామాల్లో కమ్యూనిటీలను అభివృద్ధి చేసేందుకు వారంతా కలసి ఒకే ప్రదేశంలో మాట్లాడుకొనేందుకు ప్రారంభించిన కమ్యూనిటీ భవనాలు అసంపూర్తిగానే ఉన్నాయి. వాటిని వినియోగంలోకి తీసుకొని వస్తే కనీసం అంగన్‌వాడీ కేంద్రాలు కొనసాగేందుకు అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు. మండలంలోని హస్నాబాద్, హుసేన్‌పూర్ గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో వృథాగా ఉన్న భవనాలు వినియోగంలోకి తీసుకొనిరావాలని ప్రజలు కోరుతున్నారు.



హస్నాబాద్ ఎస్సీకాలనీలో వృథాగా ఉన్న కమ్యూనిటీ భవనం

బీక్యానాయక్‌తండాలో ఆబ్కారీ దాడులు



పానకం బారబోస్తున్న సిబ్బంది

రేగడిమైలారం బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని రేగడిమైలారం పరిధిలోని బీక్యానాయక్‌తండాలో దాడులు చేయగా కిషన్‌నాయక్ దగ్గర లీటారు నాటుసారా, 30 లీటర్ల బెలం పానకం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ చెప్పారు. కేసు నమోదుచేసి అరెస్టు చేశామని అన్నారు. దాడుల్లో సిబ్బంది షాకీర్‌హమ్మద్, సిద్దయ్య, సుధాకర్, మమత తదితరులున్నారు.

దర్గాలో మాజీ మంత్రి పూజలు



చిట్లపల్లి దర్గావద్ద పూజలు చేస్తున్న జైపాల్ రెడ్డి

కొడంగల్, న్యూస్‌టుడే: మండలంలోని చిట్లపల్లి దర్గాలో మాజీ కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డి పూజలు చేసి దట్టీని కప్పారు. ఓ ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన ఆయన దర్గాను దర్శించుకొన్నారు. దర్గాలోని పెద్దలు ఆయనను సన్మానించారు. ఈకార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, సలీం, కృష్ణంరాజు, శ్రీరాంరెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

బొంరాస్‌పేట: మండలంలోని రేగడిమైలారంలో మతిస్థిమితంలేని యువకుడు రాజు(32) విద్యుత్‌షాక్‌తో మృతిచెందినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామంలో మతిస్థిమితం లేకుండా తిరుగుతూ ఆదివారం ఊరుకు సమీపంలోని వ్యవసాయ పొలం దగ్గర తీగలు పట్టుకోవటంతో మృతిచెందినట్లు చెప్పారు. పినతల్లి చంద్రబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు చెప్పారు.

సమస్యల పరిష్కారంలో ముందంజ



మాట్లాడుతున్న రఘురాంరెడ్డి

కోస్గి, న్యూస్‌టుడే: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ఎప్పుడూ ముందుంటుందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రఘురాంరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంతో చర్చించి ఇప్పటి వరకు ఎన్నో సమస్యలను పరిష్కరించి, ఉపాధ్యాయ, ఉద్యోగులకు పలు ప్రయోజనాలు కలిగించిందన్నారు. 398 వేతన ఉపాధ్యాయులకు త్వరలో నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరీ, సీపీఎస్ విధానం రద్దు అంశాలే ప్రధాన ఎజెండాగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నారాయణగౌడ్, నాయకులు దానంసుధాకర్, శ్యాంబాబు, రవిప్రకాష్, పాపిరెడ్డి, రమేష్, మధుసుధన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామలింగేశ్వర జాతర



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు



మిఠాయిలు కొనుగోలు చేస్తున్న భక్తులు

ముంగిమళ్ళ కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: ముంగిమళ్ళ గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర ఆలయం ఉత్సవాలను శ్రావణమాస ముగింపు సందర్భంగా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం పరిసర ప్రాంత వాసులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. దీంతో ఆలయం కిక్కిరిసి పోయింది. ఆలయంలో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భక్తులు భజన కార్యక్రమాలు చేపట్టారు.



దుకాణం వద్ద మహిళల కొనుగోళ్లు

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పెంచండి

మద్దూరు: జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు 27శాతం నుంచి 50శాతాని రిజర్వేషన్లు పెంచాలని తెలంగాణ బీసీ కులం ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండుయాదవ్ డిమాండ్ చేశారు. బీసీ కులం ఐక్యవేదిక అధ్వార్యంలో మద్దూరులో మండల స్థాయి బీసీ నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీ సంఘం నియోజక వర్గం అధ్యక్షుడు బస్వరాజ్‌యాదవ్, మండల బీసీ నాయకులు వంచర్లగోపాల్ గౌడ్, మల్లేష్ యాదవ్, రామేష్‌యాదవ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాండు యాదవ్

సేవలు మరువరానివి



వీఆర్‌వోలను సన్మానిస్తున్న గ్రామస్థులు

కొడంగల్, న్యూస్‌టుడే: బదిలీపై వెల్లిన వీఆర్‌ఓ సాయిరెడ్డితో పాటు రాఘవేందర్, ప్రతాప్‌రెడ్డిలకు ఘనంగా సన్మానం చేశారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండిసేవలు అందించారని, మరువరానివని కొనియాడారు. ఎవరికీ వివాదాలు రాకుండా సమస్యలను సానుకూలంగా పరిష్కరించే వారని అన్నారు. ఈ సందర్భంగా వీఆర్‌ఓ సాయిరెడ్డి మాట్లాడారు.

కోస్గి పీఆర్టీయూ నూతన కార్యవర్గం

కోస్గి, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ కోస్గి మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కోస్గిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షునిగా రమేష్, ఉపాధ్యక్షులుగా కే. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మధుసూధన్ ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా పాపిరెడ్డి, మహిళా ఉపాధ్యక్షులుగా అన్నపూర్ణ, కార్యదర్శిగా వెంకటేశ్వర్‌రావు, మహిళ కార్యదర్శిగా మాధవి ఎన్నికయ్యారు. వీరికి జిల్లా అధ్యక్షుడు రఘురాంరెడ్డి నియామక పత్రాన్ని అందజేసారు.

కొడంగల్	పోలీస్ స్టేషన్ - 284233	సీఐ కార్యాలయం - 284225	తహసీల్దార్ కార్యాలయం - 284236	వ్యవసాయ కార్యాలయం - 284722	ఏస్టీవో కార్యాలయం - 284359	విద్యుత్ కార్యాలయం - 284226
	అవినీతి నిరోధక శాఖ:	9440446143	ఎంపీడీవో కార్యాలయం - 284227	అటవీశాఖ కార్యాలయం - 284603	సివిల్ ఆసుపత్రి - 284326	ఐసీడీఎస్ కార్యాలయం - 284285
కోస్గి	ఎంపీడీవో కార్యాలయం - 281153	తహసీల్దార్ కార్యాలయం - 281149	విద్యుత్ కార్యాలయం - 281135	పోలీస్ స్టేషన్ - 281133	సివిల్ ఆసుపత్రి - 281134	

29న జోనల్ స్థాయి ఖోఖో పోటీలు

దౌల్తాబాద్: మండలంలోని కుదురుమల్ల ఉన్నత పాఠశాలలో ఈ నెల 29న జోనల్ స్థాయి అండర్ 14, 17 ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు తెలిపారు. ఈ పోటీలలో బొంరాస్‌పేట, కొడంగల్, దౌల్తాబాద్ మండలాల జట్లు పాల్గొంటాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కొడంగల్



భూనీడ్‌లో మట్టి వినాయకుని అందజేస్తున్న యువసేన నాయకులు



దౌల్తాబాద్‌లో..



చౌడేశ్వరి ఆలయంలో

విఘ్నాధిపతికి విజయవంతంగా పూజలు!



వినాయకుడి మండపం వద్ద కాంగ్రెస్ నాయకులు



దుద్యాలలో పూజలు చేస్తున్న సర్పంచి సోంనాథ్



చెన్నారెడ్డిపల్లిలో మట్టి వినాయకుడు

మద్దూరు, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో వినాయకులకు పూజలు చేస్తున్నారు. యువజన సంఘాల సభ్యులు రోజువారీగా ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండలంలోని మద్దూరు, రేనివట్ల, నిడ్జింత, భూనీడ్, పల్లెర్ల, కొత్తపల్లి, గ్రామాల్లో వినాయకులకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మద్దూరు పట్టణంలోని భవానీ యువజన సంఘం సభ్యులు 15 అడుగుల వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కుమ్మరిగేరి, కాపుగేరి, అమర్‌గడ్డ, బీసీ కాలని, పంచాయతీ భవనం దగ్గర, రామాలయంలో, కొత్తబస్టాండ్, పాతబస్టాండ్, ఆంజనేయస్వామి ఆలయంలో, యువజన సంఘల ఆధ్వర్యంలో వినాయకులను ప్రతిష్ఠించారు. మండలంలోని చెన్నరెడ్డిపల్లిలో ప్రత్యేకంగా గ్రామస్థులు మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు.



మద్దూరులో అమర్‌గడ్డ ప్రాంతంలో



మద్దూరులో 15 అడుగుల వినాయకుడు



కుమ్మరివాడలో...



పూజలు చేస్తున్న యువకులు

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులు పూజలు అందుకుంటున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడలి ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయకులను యువకులు ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం వేళ్లల్లో పూజలు చేస్తున్నారు. మండలంలోని దుద్యాలలో ఒక మండపంలోని వినాయకునికి సర్పంచి సోంనాథ్ ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనానికి తరలించారు.

కొడంగల్, న్యూస్‌టుడే: కొడంగల్ పట్టణంలోని ఇంద్రనగర్ కాలనీలోని వినాయకుడి వద్ద ఆదివారం ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వినాయకుడి వద్దకు కాంగ్రెస్ నాయకులు సుభాష్‌నాయక్, దామోదర్ రెడ్డి, భీంరాజ్, కృష్ణంరాజు అంతాకలసి పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మద్దూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర తెరాస కేటీఆర్ యువసేన ఆధ్వర్యంలో మండలంలోని మద్దూరు, భూనీడ్ గ్రామాల్లో మట్టి వినాయకుల ప్రతిమలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి మట్టి వినాయకులనే పూజించాలని యువసేన నాయకుడు మోహన్ కోరారు. భూనీడ్‌లో గ్రామ సర్పంచు మహిపాల్‌గౌడ్, సాయిలు, రాములు, యాదగిరి, వెంకటేష్, నారాయణరెడ్డి, జయవర్ధన్‌లకు, మద్దూరులో జేఏసీ నాయకులకు మట్టి వినాయకులను అందజేశారు.

దౌల్తాబాద్: మండల కేంద్రంలోని కుమ్మరివాడలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకునికి యువకులు ఘనంగా పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో నెలకొల్పిన వినాయకులకు చిన్నా పెద్ద తేడా లేకుండా పూజలు నిర్వహించారు. ఆదివారం మండలంలోని గోకపస్లావాద్, తిమ్మారెడ్డిపల్లి, నీటూర్, బాలంపేట, చంద్రకల్ గ్రామాల్లో ఆలయాల్లో ఏర్పాటుచేసిన వినాయకులకు ఆయాగ్రామాల సర్పంచిలు పూజలు నిర్వహించారు. ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.

సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహించండి

కొడంగల్ పట్టణం: సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద్‌రావ్ డిమాండ్ చేశారు. ఆదివారం కొడంగల్ పట్టణంలోని రెడ్డిబసిరెడ్డి ఫంక్షన్ హాలులో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచనదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తే తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన వారి ఆత్మలు శాంతిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ న్యాయవాది బస్వరాజ్, కుర వెంకటయ్య, బంటురమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రహ్లాద్ రావు

నేడు కేజీబీవీ సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా

కోస్గి, న్యూస్‌టుడే: కేజీబీవీ సమస్యలపై ఈనెల 28న (నేడు) కలెక్టర్ కార్యాలయాల ఎదుట చేపడుతున్న ధర్నా కార్యక్రమానికి యూటీఎఫ్ మద్దతు పలుకుతుందని కోస్గి మండల శాఖ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 10వ పీఆర్సీని అనుసరించి ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతనాలు పెంచాలని, విద్యాశాఖలోని మహిళ ఉపాధ్యాయులకు వర్తించే అన్నిరకాల సెలవులను వర్తింప చేయాలన్నారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను మంజూరు చేయాలని, ఆరోగ్యకార్డులు అందించాలని అన్నారు.

29న వ్యాయామ ఉపాధ్యాయులు సమావేశం

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: కొడంగల్ జోనల్‌స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం 29న దౌల్తాబాద్ మండలంలోని కుదురుమళ్ల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జోనల్ కార్యదర్శి వడెన్న తెలిపారు. వచ్చే నెల మొదటి వారంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు జోనల్ స్థాయిలో క్రికెట్‌జట్టు ఎంపికపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి వివిధ పాఠశాలల్లోని పీఈటీ, పీడీలు ఉదయం 10గంటలకు హాజరుకావాలని వడెన్న కోరారు.

తలాపునే నదులు.. విఘ్నాధిపతికి తిప్పలు

● నిమజ్జనానికి నీరులేని దుస్థితి
● తుంగభద్ర, కృష్ణా తీరంలో 2 వేలకు పైగా విగ్రహాలు


చిన్నధన్వాడ శివారులో నీరు లేక పిచ్చి మొక్కలతో తుంగభద్ర నది


రాజోలి తుంగభద్ర నదిలో ఈ చిన్నపాటి మడుగునీరే దిక్కు

న్యూస్‌టుడే, రాజోలి

లంబోధరుడు భువికి వచ్చిన వేళ.. నదులు, వాగులు గలగలా ప్రవహించాలి. పంటలు పచ్చగా కలకలలాడాలి. తిరిగి నిమజ్జనానికి వెళ్లిన గణనాథుడు సంబరాల మధ్య సాగనంపడం.. నిండైన నీటిలో నిమజ్జనం చేయడం సంప్రదాయం. ఏళ్లుగా తీర ప్రాంత యువకులు ఉత్సాహంగా నిమజ్జనాలను అలాగే నిర్వహించేవారు. ప్రస్తుతం తుంగభద్ర, కృష్ణా తీరంలోని ప్రాంతాల పరిస్థితి భిన్నంగా ఉంది. చరిత్రలో ఎన్నడూ లేనంతగా తుంగభద్ర నది వట్టిపోయింది. కృష్ణానదిలో నీరు లేక వెలవెల బోతోంది. వాగులు, వంకల్లో చుక్కనీరు కనిపించడం లేదు. బావులు భూగర్భ జలాలు తగ్గి నిమజ్జనానికి రాని పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రస్తుతం వినాయకులు పూజలు అందుకుంటున్నారు. అయిదు రోజులు, తొమ్మిది, 11 రోజులలో గణనాథులను నిర్వాహకులు నిమజ్జన ఊరేగింపునకు తరలిస్తారు. ఈ తరుణంలో నిమజ్జనానికి నీరులేకపోవడం నిర్వాహకుల్లో కలవరపాటుకు గురిచేస్తోంది. భారీ వర్షాలు లేక.. వాగులు పారని పరిస్థితి ఉండటంతో.. బొజ్జగణపయ్యా.. నడిగడ్డకు ఈ కరవు ఏమిటయ్యా.. వెళ్లి గంగమ్మ తల్లికి మా పరిస్థితిని చెప్పవయ్యా.. అంటూ ప్రజలు పూజలు చేస్తున్నారు. చాలా గ్రామాల్లో గణపయ్య మండపాల్లో అహోరాత్రులు అఖండ భజనలు నిర్వహిస్తున్నారు.

వెయ్యి ప్రతిష్ఠ.. రెండువేలు నిమజ్జనం

.. అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ, రాజోలి, వడ్డేపల్లి, మానవపాడు, ఇటిక్యాల, అలంపూర్, ఉండవెల్లి మండలాల్లో మొత్తం 136 గ్రామాలు ఉన్నాయి. వీటి పరిధిలో ఒక్కో గ్రామంలో 5కి పైగా విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండల కేంద్రాల్లో.. 20 నుంచి 40 విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఇళ్లల్లో భక్తులు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తున్న విగ్రహాలు, వాడవాడనా ప్రతిష్ఠించిన విగ్రహాలను కలుపుకొని సుమారు వెయ్యికి పైగా ఉన్నాయి. ఇవి కాకుండా.. బీచుపల్లిలోని కృష్ణానదిలో, రాజోలిలోని తుంగభద్ర నదిలో నిమజ్జనం చేసేందుకు హైదరాబాదు, రాయలసీమలోని కర్నూలుతోపాటు చుట్టుపక్కలన ప్రాంతాల గ్రామాలు, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి భక్తులు విగ్రహాలను తీసుకొస్తారు. ఇలా.. సుమారు రెండు వేలకు పైగా విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ఇప్పటికే ఇందు కోసం పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. రాత్రి వేళ ఇబ్బంది లేకుండా ఎక్కువ వెలుగునిచ్చే విద్యుత్తు బల్బులను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు లేక తుంగభద్ర నదిలో ఎక్కడా నీరు లేదు. వాగులు, చెరువుల్లో నీరు కానరావడం లేదు. బావుల్లో నీరు ఇంకిపోయింది. దీంతో ఉన్న కొద్దిపాటి నీటిలోనే పెద్ద ఎత్తున విగ్రహాలను నిమజ్జనం చేయాల్సిన పరిస్థితి.. చుట్టుపక్కల ప్రాంతాల వారు బీచుపల్లికి అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి.


గణపతిని సుంకేసులకు తరలిస్తున్న చిన్నారులు

ఇదేమి వింత.. తప్పని చింత

నీటితో కలకలలాడే కృష్ణా నది నుంచి నీరు దిగువకు రావడం లేదు. దీంతో బీచుపల్లి వద్ద నీటి ప్రవాహం లేదు. ప్రస్తుతం విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు మడుగుల్లో ఆగి ఉన్న నీటి వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఒక్క చోటే 1300కి పైగా విగ్రహాలను నిమజ్జనం చేయనున్నట్లు రెవెన్యూ, పోలీసు అధికారులు అంచనా వేస్తున్నారు.

● ఆగస్టు మాసంలో నిండుకుండలా ప్రవహించే తుంగభద్ర నది ఆరు నెలలుగా నీరు లేక వట్టిపోయింది. అయిజ మండలం నుంచి రాజోలి, వడ్డేపల్లి, మానవపాడు, అలంపూర్, ఉండవెల్లి మండలాల గ్రామాల తీరం వెంట చుక్కనీరు లేదు. దీంతో ఈ గ్రామాలలో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. కనీసం వాగుల్లో అయినా నిమజ్జనం చేద్దామంటే నీరు లేదు. సుంకేసుల జలాశయం గేట్ల ముందు వాననీటితో నిండిన మడుగులో నిమజ్జనం కోసం అధికారులు పరిశీలించి ఏర్పాట్లు చేశారు.

● రాజోలి మండలంలోని మాన్‌దొడ్డి ప్రజలు గ్రామంలోని బావిలో ఏటా వినాయక నిమజ్జనం చేసేవాళ్లు ప్రస్తుతం ఆ బావిలో నీరు లేకపోవడంతో నిమజ్జనం కోసం ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదని మండపాల నిర్వాహకులు ఆలోచనల్లో పడ్డారు.

● మానవపాడు, ఉండవెల్లి మండలాలకు చెందిన గ్రామాల నుంచి విగ్రహాలను నిమజ్జనానికి కర్నూలు జిల్లాలోని కేసీ కాలువకు తరలించే వారు. ప్రస్తుతం కేసీ కాలువలో చుక్కనీరు లేదు. దీంతో ఆ విగ్రహాలన్నీ ఎక్కడ నిమజ్జనం చేయాలో తెలియక నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నారు. నిమజ్జనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే.. రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


మాన్‌దొడ్డిలో ఒట్టిపోయిన పెద్ద వాగు

జోగులాంబ అమ్మవారికి బంగారు నాలుక విరాళం

అలంపూర్, న్యూస్‌టుడే : అలంపూర్ అయిదో శక్తిపీఠమైన జోగులాంబ అమ్మవారికి బంగారు నాలుకను కర్నూల్‌కు చెందిన నాగచంద్రవతి తయారు చేయించారు. ఆదివారం ఆమె అమ్మవారి దర్శనానంతరం 15 గ్రాముల బరువున్న రూ. 27,000 విలువైన నాలుకను అందజేసినట్లు ఈవో గురురాజ తెలిపారు.


బంగారు నాలుక

మానవ జాతికి మార్గదర్శకుడు వాల్మీకి

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి

నాగవరం(వనపర్తి గ్రామీణం), న్యూస్‌టుడే : ఆదికవి వాల్మీకి మహర్షి మానవ జాతి మనుగడకు మార్గదర్శి అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాగవరంలో ఐక్య వాల్మీకి పోరాట సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆయనతోపాటు ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నిరంజన్‌రెడ్డి మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో వాల్మీకులు ఎస్సీ, ఎస్టీలుగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వారిని ఎస్టీ జాబితాలో చేర్చడానికి చెల్లప్ప కమిటీ చేత రాష్ట్రవ్యాప్తంగా అధ్యయనం చేయించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. కొందరు కావాలనే రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, వారిని నమ్మవద్దన్నారు. ప్రభుత్వం విద్యపై దృష్టి సారించిందన్నారు. పిల్లలను చదివించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాష్ట్రంలోని 525 గురుకులాలు మంజూరు చేసిందన్నారు. సాగునీరు, విద్య, రహదారులపై ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడుతూ.. మానవాళికి సత్ప్రవర్తనకు దిశానిర్దేశం చేసిన వ్యక్తి వాల్మీకి మహర్షి అన్నారు. వైఎస్ హయాంలోనే వాల్మీకి సమాఖ్య ఏర్పాటు చేశారన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించామన్నారు. పిల్లలను చదివించాలన్నారు. భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు మెరగుపడతాయన్నారు. వాల్మీకులకు కామన్‌హాల్ కోసం స్థలం చూపిస్తే నిధులు మంజూరు చేయిస్తానన్నారు. భాజపా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బి.కృష్ణ మాట్లాడుతూ.. వాల్మీకి సంఘం కామన్‌హాల్ కోసం స్థలం ఇస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీసభ్యుడు వెంకటయ్యయాదవ్, ఐక్యవాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సర్పంచి రేగు అరుణ, ఎంపీటీసీసభ్యురాలు నారమ్మ, డీసీసీబీ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, సంఘం నాయకులు రామ్మూర్తినాయుడు, తిరుమలేష్‌నాయుడు, గట్టుతిమ్మప్ప, ఉమ్మళ్లరాములు, కౌన్సిలర్లు గట్టుయాదవ్, ఉంగ్లం తిరుమల్, రాములు, ఉమ్మల్లరాములు, నారాయణరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే చిన్నారెడ్డితోపాటు పలువురు నాయకులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.


వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నిరంజన్‌రెడ్డి, చిన్నారెడ్డి

కర్ణాటకలో మొదలైన వంతెన నిర్మాణ పనులు

శాంతినగర్, న్యూస్‌టుడే : ఆర్డీఎస్ ప్రధాన కాలువకు కర్ణాటక పరిధిలోని 12వ కిలోమీటర్ వద్ద గత రెండు నెలలుగా నిలిచిపోయిన వంతెన నిర్మాణ పనులు ఎట్టకేలకు మొదలుపెట్టారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరగకపోతే కాలువలో నీటిపారుదల దిగువకు వచ్చే పరిస్థితి ఉండదు. దీనిపైన తెలంగాణ రాష్ట్ర అధికారులు పలుమార్లు కర్ణాటక రాష్ట్రానికి వెళ్లి అక్కడి అధికారులతో సమావేశమై వారిపైన ఒత్తిడి చేశారు. దీనిపైన కర్ణాటక అధికారులు సైతం పని జరిపించే దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. ప్యాకేజీ పనులు పొందిన ఇద్దరు గుత్తేదారులపై కర్ణాటక ఉన్నతాధికారులు ఒత్తిడి ఫలించింది. దీంతో ఎట్టకేలకు పనులు మొదలయ్యాయి. ఆదివారం బ్రిడ్జి స్లాబ్ కోసం సెంట్రింగ్ వేసినట్లు తెలిసింది. వచ్చే వారంలో స్లాబ్ పనులు పూర్తి చేయిస్తామని కర్ణాటక డీఈఈ రామయ్య తెలిపారు.

వాగు వచ్చింది.. సంతోషం తెచ్చింది


అమరవాయిలో ట్రాక్టర్ సాయంతో వాగు దాటుతున్న ప్రజలు

● జోరందుకున్న వాన..
● ఉధృత ప్రవాహం.. స్తంభించిన రాకపోకలు

మానవపాడు, న్యూస్‌టుడే : నెలలుగా వర్షాలు లేక అవస్థ పడిన అన్నదాతలు.. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చుక్కనీరు లేక వట్టిపోయిన వాగులన్నీ జళకళ సంతరించుకుంటున్నాయి. తాజా వర్షంతో పొంగి పొర్లుతుండటంతో పొలం పనులు ముమ్మరం చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల పంటలకు నష్టం చేకూర్చింది. మండలంలో వారం రోజులుగా రాత్రి, సాయంత్రం, ఉదయం అనే తేడా లేకుండా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. దీని వల్ల మండలంలోని నారాయణపురం, చెన్నిపాడు, పెద్దపోతులపాడు, అమరవాయి, పెద్దఆముదాలపాడు, కలుకుంట్ల తదితర గ్రామాలలో వాగులు వర్షపు నీటితో పొంగిపొర్లుతున్నాయి. గోకులపాడు, అమరవాయి, చెన్నిపాడు గ్రామాల వాగులపై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఈ మూడు గ్రామాలు జలద్బింధనమయ్యాయి. రాకపోకలు స్తంభించి ప్రజలు వాగులు దాటలేక మూడు గంటలపాటు తీవ్ర అవస్థ పడ్డారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. మధ్యాహ్నానికి వాగులలో నీటి ప్రవాహం కొంత తగ్గడంతో ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలతో ప్రజలు ఆయా వాగులు దాటి వారి పనులు చక్కబెట్టుకున్నారు.


పోతులపాడు శివారులో జోరువానలో వ్యవసాయ పనులకు వెళ్తున్న అన్నదాతలు


చెన్నిపాడు వాగు నిండుగా ప్రవహించడంతో ఆటో సాయంతో వాగు దాటుతున్న ప్రజలు


అమరవాయి వాగులో మహిళా చిరువ్యాపారుల అవస్థలు



ఈ-పాస్ విధానంలో వేలిముద్ర వేస్తున్న దృశ్యం

ఈ-పాస్‌కే మస్కా

- వేలిముద్రలు వేయించుకొని సరకులు తరవాత ఇస్తామంటున్న డీలర్లు
- ఎలక్ట్రానిక్ కాంటాపై బాట్లు పెడుతున్న వైనం
- ప్రజా పంపిణీలో ఆగని అక్రమాలు

ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం ఎన్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెడుతున్నా లక్ష్యం నెరవేరడం లేదు. అక్రమార్కులు అడ్డదారులు వెతుకుతూనే ఉన్నారు. అత్యంత ఆధునిక పద్ధతుల్లో తీసుకొన్ని 'ఈ-పాస్'కు కూడా డీలర్లు మస్కా కొడుతున్నారు. నిరుపేదలకు అందాల్సిన చౌకధరల సరకులు పక్కదారి పట్టిస్తున్నారు. కార్డు దారుల నుంచి ఈ-పాస్‌లో వేలిముద్ర వేయించుకొని.. సరకులు ఇంకా రాలేదు, తరవాత ఇస్తామంటూ వెనక్కి పంపిస్తున్నారు. అసలు సరకులు రాకపోతే లబ్ధిదారులతో వేలి ముద్రలు తీసుకోవాల్సిన అవసరం ఏముందో వారికే తెలియాలి. 'ఈ-పాస్'కే మస్కా కొడుతున్న వైనం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. జిల్లాలోని పలుచోట్ల డీలర్లు ఇలాగే అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్

జిల్లాలో ఆహార భద్రత కార్డులు 3,38,929, అంత్యోదయ ఆహార భద్రత కార్డులు 27,453, అన్నపూర్ణ ఆహార భద్రత కార్డులు 270 ఉన్నాయి. ఈ లెక్కన మొత్తం 3,66,742 కార్డులు ఉన్నాయి. కార్డులో నమోదైన ఒక్కో సభ్యుడికి 6 కిలోల చొప్పున బియ్యం, కార్డుకు అరకిలో చక్కెర, కిలో ఉప్పు ప్యాకెట్, ఇతర నిత్యావసరాలు అందించాల్సి ఉంది. కిలో బియ్యం రూపాయి చొప్పున 35 కిలోలకు కేవలం రూ.35 మాత్రమే తీసుకోవాల్సి ఉండగా.. కొందరు డీలర్లు రూ.42 తీసుకుంటున్నారు. అదేమంటే చక్కెరతో కలుపుకొని ఇస్తామని చెబుతున్నా.. కార్డుదారులకు మాత్రం చక్కెర ఇవ్వడం లేదు. ఎవరైనా అడిగితే.. ఈ నెల కోటా అయిపోయింది.. వచ్చే నెలలో ఇస్తాంలే అంటూ చెప్పి పంపితున్నారు.

తూకంలో మహా మోసం

తూకాల్లో తేడాలు రాకుండా ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అందజేస్తున్న నిత్యావసర సరుకులు సక్రమంగా అందించాలనే లక్ష్యంతో ఎలక్ట్రానిక్ కాంటాలు ఏర్పాటు చేయించారు. వాటికి ఈ-పాస్ మిషన్లు అనుసంధానం చేశారు. ఈ విధానంతో పూర్తి పక్కాగా లబ్ధిదారులకు నిర్దేశించిన సరకులు వందశాతం అందడంతో పాటు అక్రమాలకు తావుండదని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ భావించారు. ఈ విధానానికి కూడా కొందరు డీలర్లు గండి కొడుతూ.. తమకు అనుకూలంగా మార్చుకుని పాత పద్ధతిలో అక్రమాలకు పాల్పడతున్నారు. దుకాణాల్లో ఈ-పాస్ మిషన్ ద్వారా వేలిముద్రలు తీసుకుని.. కాంటాపై మాత్రం బియ్యానికి బదులుగా తూకం రాళ్లు పెడుతున్నారు. ఎలక్ట్రానిక్ కాంటాపై బరువు సరిగా ఉండటంతో ఈ-పాస్ యంత్రం అనుమతి ఇస్తుంది. కార్డుదారులకు మాత్రం ఇంకా బియ్యం రాలేదని, కోటా వచ్చాక ఇస్తామని చెప్పి పంపుతున్నారు. ఈ-పాస్ ద్వారా ఒక్కసారి అనుమతి పొందితే మరోసారి బియ్యం తూచే అవకాశం ఉండదు. కార్డు దారులతో వేలిముద్రలు తీసుకొని, కాంటాపై బాట్లు పెట్టి తూకం వేస్తున్న డీలర్లు బియ్యాన్ని మాత్రం నల్లబజారుకు తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

65 వేల మంది తీసుకోవడం లేదు..

జిల్లాకు అంత్యోదయ ఆహార భద్రత కార్డుదారులకు పంపిణీ చేసేందుకు సరాసరి ప్రతి నెల 27,453 ప్యాకెట్ల చక్కెర అంటే 13,726 కిలోలు ప్రభుత్వం సరఫరా చేస్తోంది. ఈ-పాస్ విధానం ద్వారా అందించిన సరకులు ప్రతి నెలా సరాసరి 65 వేల మందికి పైనే తీసుకోవడం లేదు. నిత్యావసర సరకులు తీసుకున్న అంత్యోదయ ఆహార భద్రత కార్డుదారుల్లోనూ సగానికంటే ఎక్కువ మందికి చక్కెర ఇవ్వడం లేదు.

ఈ నెలలో ఇప్పటి వరకు ప్రజా పంపిణీ ఇలా : మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 799 చౌక ధరల దుకాణాల ద్వారా 2,99,848 లావాదేవీలు జరిగాయి. వీటి ద్వారా ఆదాయం రూ.75,57,278 వచ్చింది. ఈ నెలలో కూడా 66,894 మంది నిరుపేదలు ప్రజా పంపిణీకి దూరంగా మిగిలిపోయారు.



జిల్లా కేంద్రంలోని ఓ దుకాణంలో ఈ-పాస్ ఎలక్ట్రానిక్ మిషన్‌పై బాట్లు పెట్టి తూకం చేస్తున్న దృశ్యం



సరకులు ఇస్తేనే వేలిముద్ర ఇవ్వాలి.. : ప్రజా పంపిణీ సరకుల సరఫరాలో అక్రమాలకు తెర దించడానికే 'ఈ-పాస్' విధానం పెట్టారు. కార్డుదారు కచ్చితంగా తమకు సరకులు ఇచ్చిన వాటికి మాత్రమే డబ్బు చెల్లించాలి. బియ్యం, చక్కెర, ఇతరత్రా సరకులు ఇస్తేనే 'ఈ-పాస్' యంత్రంలో వేలిముద్ర ఇవ్వాలి. ముందుగా వేలిముద్ర తీసుకొని సరకులు తరవాత ఇస్తామన్న మాటే లేదు. వేలిముద్ర వేసిన సమయంలోనే సరకు, దాని బరువు వివరాలు డీలరు లబ్ధిదారుకు చెప్పాల్సి ఉంటుంది. కాంటాలపై ఇతరత్రా బరువు పెట్టి 'ఈ-పాస్' యంత్రంలో వేలిముద్ర ఇవ్వాలంటే కార్డు దారులు ఎవరూ అంగీకరించరాదు.

– శారదా ప్రియదర్శిని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, మహబూబ్‌నగర్

సూపర్ లగ్జరీలో సదుపాయాలు మృగ్యం

- సామర్థ్యం లేని బస్సులతో ప్రయాణికుల అవస్థలు

సదుపాయాల్లేని బస్సులకు వివిధ రకాల పేర్లు పెట్టి ఆర్టీసీ సంస్థ ప్రయాణికులను దోపిడీ చేస్తోంది. ఛార్జీలకు తగ్గట్టు వసతులు కల్పించడం లేదు. సామర్థ్యంలేని పాత బస్సులతో అవస్థలు తప్పడం లేదు. మరోపక్క బస్సుల నిర్వహనను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కిటికీ అద్దాలు పగిలి వర్షపు నీళ్లు లోపలికి వచ్చి సీట్లు తడుస్తున్నాయి. టైర్లు దుస్థితికి చేరి బటనింగ్ ఊడిపోయి ప్రమాదకరంగా మారుతున్నాయి. అయినా ఆర్టీసీ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. సూపర్ లగ్జరీ పేరుతో నడుపుతున్న బస్సులు పూర్తి అధ్వానంగా ఉన్నాయి.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ గ్రామీణం



ప్లాట్‌ఫామ్ పైకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్న సూపర్ లగ్జరీ బస్సు



ఇటీవల హైదరాబాద్‌కు వెళ్లిన బస్సు టైరు బటనింగ్ ఊడిన దృశ్యం

పరిశుభ్రతను పట్టించుకోని అధికారుల..

మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు సర్వీసులు తిప్పుతున్న సూపర్ లగ్జరీ బస్సుల్లో ఏమాత్రం శుభ్రత పాటించడం లేదు. డ్రైవర్ క్యాబిన్ మొదలుకొని ప్రయాణికుల సీట్లు, కిటికీలు, అడుగు భాగం (ఫుట్ ప్లేస్), పైకప్పు ఇలా బస్సంతా ఏదో ఒక లోపంతో ప్రయాణికులు ఇబ్బందులతోనే ప్రయాణం చేస్తున్నారు. వర్షం కురిస్తే నీళ్లు కిటికీల్లోంచి లోపలికి వచ్చి సీట్లు తడుస్తున్నాయి. కొన్ని బస్సులకు కిటికీలు తుప్పుపట్టి తెరుచుకోవడం లేదు. కొన్నింటికి కిటికీ అద్దాలు పగిలితే రేకులు బిగించారు. దాదాపు అన్ని బస్సుల్లో ముఖద్వారం వద్ద ఫుట్‌బోర్డు అధ్వానంగా ఉంటున్నాయి. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో నుంచి ప్రతిరోజు రాజధానికి 17 బస్సులు 43 ట్రిప్పులు తిరుగుతున్నాయి. ఒకటి రెండు మినహా దాదాపు అన్ని బస్సుల్లోనే పరిస్థితి అధ్వానంగా ఉన్నాయి. డిపోలో 18 మంది హెల్పర్లు, 28 మంది మెకానిక్‌లు, ఇద్దరు టైరు మెకానిక్‌లు, మరో నలుగురు కోచ్ బిల్డర్లు, 30 మంది శుభ్రం చేసే కార్మికులు ఉన్నారు. ఇంత మంది పనిచేస్తున్నా రాజధానికి వెళ్లే బస్సులు డిపో నుంచి అధ్వానంగా ప్లాట్‌ఫామ్‌పైకి వస్తుండటం గమనార్హం. ఈ నెల 24వ తేదీ ఓ సూపర్ లగ్జరీ బస్సు మధ్యాహ్నం 12.30 గంటలకు మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు బయలు దేరింది. షాద్‌నగర్ దాటిన తరవాత వెనుక టైరు నుంచి పెద్దశబ్దం వచ్చింది. బస్సును ఆపి పరిశీలించగా.. టైరు బటనింగ్ ఊడింది. డ్రైవర్ విధిలేక నెమ్మదిగా బస్సును రాజధానికి చేర్చారు. బస్సు టైర్ల సామర్థ్యం కూడా సరిగా చూసుకోకుండానే డిపో నుంచి ప్లాట్‌ఫామ్‌పైకి పంపుతుండడం మెకానిక్‌ల పనితీరుకు అద్దం పడుతోంది. డిపోలో బస్సులను శుభ్రం చేసే వాషర్స్ 30 మంది ఉన్నా.. బస్సుల్లో మాత్రం అపరిశుభ్రత తప్పడం లేదు. ఈ దుస్థితిని డిపో మెకానికల్ ఫోర్‌మన్ (సహాయ మేనేజర్) రాజశేఖర్ దృష్టికి తీసుకెళ్లగా.. బస్సుల శుభ్రత, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. హైదరబాద్‌కు నడిపే ఒకటి రెండు బస్సులు మాత్రమే బాగలేవని, మిగతా బస్సులు బావున్నాయని పేర్కొన్నారు.



దుస్థితికి చేరిన అడుగుభాగం కవర్

సరైన వసతుల్లేక రైతులు నష్టపోతున్నారు

మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్




సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వర్

పాలమూరు, న్యూస్‌టుడే : మనది వ్యవసాయ ఆధారిత దేశమైనా రైతులకు సరైన మౌలిక వసతులు లేక తీవ్రంగా నష్ట పోతున్నారని మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కళా భవన్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మూడ్రోజుల రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఉండటం లేదని, తరవాత మాత్రం మార్కెట్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేర్కొన్నారు. ధరలేని పరిస్థితుల్లో పంటలను నిల్వ చేయడానికి గిడ్డంగులను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతులపై జరిపిన సర్వేలో 40శాతం మంది వ్యవసాయంపై విముఖతతో ఉన్నారని తెలిపారు. వ్యాపారం, ఇతర అనుబంధ రంగాల వైపు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. చిన్న కమతాలతో పంటలు పండక, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు వ్యవసాయంపై ఆసక్తి చూపడం లేదని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం ద్వారా ఇక్కడ రైతులు పండించిన పంటలకు ధర లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దిగుమతి చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని, నిరుద్యోగం పెరగిపోతుందని అన్నారు. వ్యవసాయంపై వేసిన ఎంఎస్ స్వామినాధన్ కమిషన్, జయంతి ఘోష్ కమిషన్ సిఫారస్సులను అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ వ్యవస్థ నుంచి వ్యవసాయాన్ని కాపాడాలన్నారు. రైతులకు మేలు రకమైన వంగడాలు, అధునాతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలని కోరారు. పండించిన పంటలకు మంచి ధరను అందించి, బ్యాంకర్లు, ప్రభుత్వాలు రైతులకు రుణాలు అందించాలన్నారు. శిక్షణ తరగతులకు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్రామ్‌రెడ్డి అధ్యక్షత వహించగా.. రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్, నాయకులు జబ్బార్, ఉమా మహేశ్వర్‌రెడ్డి, అనంతరెడ్డి, జంగారెడ్డి, లక్ష్మి, రామిరెడ్డి, శ్రీనివాస్, చంద్రకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సుందర రూపం.. సుగుణాల సారం

ఒక్కో భాగం సందేశాల సమాహారం ● తెలుసుకొంటే ప్రయోజనాలెన్నో..



చిన్నాపెద్దా, ఆడామగ అన్న తేడాలేకుండా కొలిచే వినాయకుడికి.. పార్వతీ తనయుడు, ఆదిదేవుడు, ప్రథమ పూజ్యుడు, విఘ్నాలను తొలగించే గణనాథుడు, మహాగణపతి అన్న పేర్లు ఉన్నాయి. అదేవిధంగా వినాయకుడు ఎన్నెన్నో రూపాల్లో దర్శనమిస్తూ భక్తుల విఘ్నాలను తొలగిస్తాడన్న పేరుంది. వీటిలో ఏ పేరుతో పిలిచినా, ఏ రూపంలో కొలిచినా తమ కోరికలు తీరుస్తాడని భక్తుల నమ్మకం. భక్తులకు కనువిందు చేసే ఆ సుందర రూపం.. ఎన్నో సుగుణాల సారమనే చెప్పాలి. వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా ఆయన రూపం లోగల సందేశాల సమాహారం గురించి కొన్ని..

– న్యూస్‌టుడే, శ్రీనగర్‌కాలనీ (నాగర్‌కర్నూల్)

పెద్దతల : వినాయకుడి పేరు వినగానే గుర్తుకువచ్చే భాగాల్లో పెద్ద తల ఒకటి. పెద్దతల చక్కటి ఆలోచనకు ప్రతిరూపంగా నిలుస్తుంది. పెద్దతలతో ఉండే వినాయకుడు లేతసూర్యుని రంగు వలె చక్కటి ఆలోచనలు కలిగి ఉంటాడు. వినాయకుడి పెద్దతల సూర్యుని తేజస్సు వలే ప్రకాశిస్తూ సకల ప్రాణికోటిని కాపాడుతుంటుందని భక్తుల విశ్వాసం.

చిన్న కళ్లు : భారీకాయం గల వినాయకుడికి చిన్న కళ్లు ఉంటాయి. చిన్న కళ్ల నిశిత చూపులకు ప్రతిరూపం. ఏకాగ్రతతో తనను పూజించే భక్తులను ఈ చిన్న కళ్లతోనే నిశితంగా పరిశీలిస్తుంటాడని వేదపండితులు చెబుతుంటారు. మనమూ సమాజంలోని ప్రతి అంశాన్ని సునిశితంగా చూడాలని వినాయకుడి చిన్న కళ్లు సూచిస్తాయి.

తొండం : వినాయకుడి తొండం అత్యుత్తమ సామర్థ్యానికి చిహ్నంగా నిలుస్తుంది. అదేవిధంగా తొండానికి దేన్నైనా స్వీకరించే శక్తితో ఉంటుంది. ప్రతి వ్యక్తీ అత్యుత్తమ ప్రతిభా సామర్థ్యాలను కలిగి ఉండి దేన్నైనా స్వీకరించి ప్రతికూల అంశాల్లోనూ తట్టుకొనే స్వభావాన్ని కలిగి ఉండాలని తొంగం సూచిస్తుంది.

చాటలాంటి చెవులు : వినాయకుడికి చాటలాంటి పరిమాణంలో గల చెవులు ఉంటాయి. విఘ్నాలను తొలగించి కోరికలను తీర్చాలంటూ భక్తులు ఎంతోమంది వినాయకుడి వద్ద మొర పెట్టుకుంటారు. భక్తులు కోరే కోర్కెలు కోకొల్లలు. కోట్లాది మంది భక్తుల మొరలను ఆలకించడానికే వినాయకుడికి చాటంత చెవులు ఉంటాయని భక్తులు నమ్ముతారు. భక్తులూ ఎదుటి వారు చెప్పే విషయాలను ఎక్కువగా వినాలని చాటలాంటి చెవులు సందేశాన్ని ఇస్తాయి.

అభయహస్తం : ఎంతటి బాధ, కష్టాల్లో ఉన్న వ్యక్తికైనా ఎదుటి వ్యక్తి సహాయం, భరోసా కల్పన కొండంత అండను ఇస్తుంది. ఆధ్యాత్మిక చింతనతో భక్తులకు అండగా ఉండి మోక్షమార్గం ప్రసాదించడానికి వినాయకుడికి అభయహస్తం ఉంటుంది. ప్రతి వ్యక్తి ఎదుటివారి కష్టసుఖాల్లో పాలుపంచుకొంటే ఎదుటి వారూ మన కష్టసుఖాల్లో పాలుపంచుకొంటారు. ఇలా.. ప్రతి వ్యక్తీ పరస్పరం సహకరించుకొంటే సమాజంలో కష్టాలు, కన్నీళ్లు ఉండకుండా ప్రతి వ్యక్తీ ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండగలుగుతాడని వినాయకుడి అభయహస్తం చెబుతుంది.

భారీ బొజ్జ : గణపయ్య బొజ్జ ఉత్తమ సుగుణాలకు రూపం. ఎన్నో సుగుణాలను నింపుకోవడంతో గణపయ్య బొజ్జ అంతగా పెరిగిపోయిందని చెబుతారు. ప్రతి వ్యక్తీ అదేవిధంగా కడుపులో సుగుణాలు, మంచి ప్రవర్తన, నడవడికను నింపుకొంటే సమాజంలో ఆరోగ్యవంతమైన, ఆనందంగా ఉంటే పౌరులుగా గుర్తింపు పొందుతాం.

చిట్టి నోరు : ఎక్కువ పనిచేస్తూ తక్కువ మాట్లాడేవారిని సమాజం ఎప్పుడూ గౌరవిస్తుంది. వినాయకుడికి ఉన్న చిట్టి నోరుతో తక్కువగా మాట్లాడుతాడు. అదేవిధంగా గణపతి ఆచితూచి మాట్లాడుతారు. అధికంగా మాట్లాడితే అనర్థాలు చోటుచేసుకుంటాయని చెబుతుంటారు. తక్కువగా మాట్లాడితే ఎన్నో ప్రయోజనాలుంటాయి.

ఏకదంతం : మంచికి ప్రతిరూపంగా వినాయకుడి ఏకదంతం నిలుస్తుంది. వినాయకుడు చెడును పోగొట్టి మంచిని మాత్రమే నిలుపుకుంటాడు. ప్రతివ్యక్తీ చెడును వదలి సర్వగుణాలతో మంచిని స్వీకరించాలని దీని సారాంశం.

చేతిలో లడ్డు : వినాయకుడు తన చేతిలో ఉన్న లడ్డును భక్తులకు పురస్కారాలుగా అందిస్తాడు. ఆకలిగా ఉన్న భక్తులకు అన్నప్రసాదంగా వినాయకుడు లడ్డూను అందిస్తాడని ప్రతీతి. అదేవిధంగా ప్రతి వ్యక్తీ ఆకలిగా ఉన్న వ్యక్తులకు అన్నపానీయాలను అందజేసి మానవతను చాటుకోవాలని వినాయకుడి చేతిలోని లడ్డూ చెబుతుంది. దానధర్మాలు చేస్తే జీవితంలో పుణ్యం లభిస్తుందని పెద్దలు చెబుతుంటారు.

ఎలుక వాహనం : వినాయకుడి వాహనం ఎలుకే. వేగంగా వెళ్లకుండా అదుపులో ఉండటానికి ఎలుక చిహ్నం. వేగంగా వెళ్తే ప్రమాదాలు చోటుచేసుకొనే అవకాశం ఉంటుంది. అందుకే ప్రతివ్యక్తీ వేగాన్ని అదుపులో ఉంచుకొని ముందుకు సాగితే ప్రమాదాల నుంచి తప్పించుకోవచ్చని ఎలుగా వాహనం మనకు సోదాహరణంగా చెబుతుంది.



వాలీబాల్ సాధన చేస్తున్న విద్యార్థులు

గురుకులం..

- ఆటలపై విద్యార్థుల ఉత్సాహం
- ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు
- జాతీయ స్థాయిలో రాణిస్తున్న వైనం

క్రీడలకు నిలయం

చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరం. ఆటలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతోపాటు మానసికోల్లాసాన్ని కలుగజేస్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థి ఆటలు ఆడాలి. వివిధ సందర్భాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థినులకు సూచిస్తున్న అంశమిది. దీన్ని కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థినులు అక్షరాలా పాటిస్తున్నారు. ఈ గురుకుల విద్యాలయం విద్యార్థినులు పాఠశాల స్థాయిలో క్రీడలు ఎక్కడ జరిగినా తప్పనిసరిగా పాల్గొంటారు. గురుకుల విద్యాలయంలో చదువుతూనే నిత్యం పాఠశాలల్లో క్రీడల్లో శిక్షణ ఇస్తుండటంతో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడల్లో ఈ విద్యాలయానికి చెందిన 12 మంది విద్యార్థినులు సంవత్సర కాలంలో 20 జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొని ఇతర విద్యార్థినులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

– న్యూస్‌టుడే, కల్వకుర్తి పట్టణం



కల్వకుర్తి బీసీ గురుకుల విద్యాలయం

కల్వకుర్తి పట్టణంలోని బాలికల గురుకుల విద్యాలయం విశాలమైన స్థలంలో ఉంది. నిత్యం ప్రతి విద్యార్థి ఉదయం సాయంత్రం తమకు ఆసక్తిగల క్రీడల్లో రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఈ గురుకుల విద్యాలయం గత దశాబ్దకాలంగా క్రీడలకు పుట్టినిల్లుగా మారింది. గతంలో రెండు సార్లు తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడలను కల్వకుర్తిలో నిర్వహించారు. వీటిలో అన్ని విభాగాల్లో ఈ గురుకుల విద్యాలయం విద్యార్థినులు రాణించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. అదే స్ఫూర్తితో పలువురు విద్యార్థినులు పాఠశాల స్థాయి నుంచి జాతీయస్థాయి వరకు తమ ప్రతిభను కనబరుస్తూ వస్తున్నారు. 2016-17 విద్యాసంవత్సరంలో పాఠశాల క్రీడా సమాఖ్య(స్కూల్‌గేమ్ ఫెడరేషన్), ఖేలో ఇండియా వంటి క్రీడల్లో 12 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో 20 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి అందరిని ఆకట్టుకున్నారు. రాజస్థాన్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, విశాఖపట్నం, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్ తదితర చోట్ల జరిగిన క్రీడల్లో పాల్గొని ప్రతిభ చూపారు. ఖేలో ఇండియా క్రీడల్లో ప్రతిభ చాటిన కృష్ణవేణి, షారాణి అనే ఇద్దరు విద్యార్థినులకు రాష్ట్ర ఖోఖో జట్టులో చోటు దక్కింది. సాధారణంగా ఎక్కడైనా క్రీడా పోటీలను నిర్వహిస్తే.. పోటీల సమయంలోనే విద్యార్థులు ఎక్కువగా ఆటల్లో సాధన చేస్తుంటారు. ఇక్కడ మాత్రం విద్యార్థినులు ప్రతి రోజు క్రీడలకు ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించుకొని సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ..

గత విద్యాసంవత్సరం చివరలో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో 12 మంది గురుకుల విద్యార్థినులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. విద్యాలయానికి చెందిన కృష్ణవేణి, షారాణి ఖోఖోలో, వాలీబాల్‌లో కవిత, ప్రత్యూష, పూజిత, పరుగుపందెంలో నీలమ్మ, పావని ప్రవళిక, లిఖిత, శిరీష, టెన్నీకాయిట్‌లో మాధవి, డిస్కస్‌త్రోలో స్వప్న పాల్గొని కల్వకుర్తి గురుకుల విద్యాలయం కీర్తి ప్రతిష్ఠలను దేశ నలుదిశలా ఇనుమడింపజేశారు.

చదువులతోపాటు క్రీడలకు ప్రాధాన్యం



విద్యాలయంలో నిత్యం చదువుకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని క్రీడలకూ ఇస్తున్నాం. ఉపాధ్యాయులు అసక్తి ఉన్న విద్యార్థినులను మొదట్లోనే గుర్తిస్తున్నారు. అనంతరం ఆసక్తిఉన్న క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. నేను ఖోఖోలో ఇప్పటి వరకు మూడు జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు నుంచి పాల్గొన్నాను. దీంతో పాటు గుజరాత్‌లో నిర్వహించిన 400 మీటర్ల జాతీయస్థాయి పరుగుపందెం పోటీల్లో మూడో స్థానంలో నిలిచా.

– *షారాణి, 9వ తరగతి*

ప్రతి రోజూ ప్రత్యేక సమయం



కేవలం పోటీలు జరిగినప్పుడు మాత్రమే సాధన చేయడం వల్ల ఎదుటి జట్టును చూసి ఆత్మస్థైర్యాన్ని కోల్పోయే అవకాశం ఉంటుంది. క్రీడల పట్ల అంతగా పట్టూ ఉండదు. నాతోపాటు తోటి క్రీడాకారులు ప్రతి రోజు క్రీడలకు ప్రత్యేకంగా కొంత సమయాన్ని కేటాయిస్తున్నాం. ఎంతటి జట్టయినా సమర్థవంతంగా ఎదుర్కొని విజయాలు సాధిస్తున్నాం. వాలీబాల్‌లో ఇప్పటి వరకు రెండు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభా చూపా.

– *కవిత, 9వ తరగతి*

ఆసక్తి ఆధారంగా శిక్షణ

గురుకుల విద్యాలయంలోని ప్రతి విద్యార్థి ఒక్కో క్రీడలో ఆసక్తి చూపుతున్నారు. వారికి ఉన్న ఆసక్తిని మొదట గుర్తిస్తాం. అనంతరం వారి ఆసక్తి ఆధారంగా ఆయా క్రీడల్లో శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థులు క్రీడలపట్ల ఆసక్తి చూపుతుండటంతోనే వారికి బాగా శిక్షణ ఇచ్చి ఆటల్లో తీర్చుదిద్దుతున్నాం. ఇక్కడి గురుకుల విద్యాలయం విద్యార్థులు ఇప్పటి వరకు పలు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొని ప్రతిభ చూపారు. విద్యాలయంలోని మిగిలిన విద్యార్థులూ ఆయా క్రీడల్లో రాణించి కల్వకుర్తికి మంచి పేరు తీసుకువచ్చేలా ముందుకు సాగుతాం.

– *లింగయ్య, ప్రిన్సిపల్, బీసీ గురుకుల విద్యాలయం, కల్వకుర్తి*

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో..



గురుకుల విద్యాలయంలో అన్ని వసతులు ఉండటంతోపాటు ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు. దీంతో మా అందరికీ క్రీడలంటే అసక్తి పెరిగింది. ఎంచుకొన్న క్రీడల్లో సాధన చేసేందుకు విద్యార్థులందరూ కలిసి వస్తుండటంతో మాలో ఏతో తెలియని ఉత్సాహం కలుగుతుంది. నేను మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపా. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ఇతర క్రీడల్లో పాల్గొని కల్వకుర్తి గురుకుల విద్యాలయానికి మంచి పేరు తీసుకువస్తా.

– *పావని, 8వ తరగతి*

క్రీడలతోనే ఆరోగ్యం



పుస్తకాలతోనే కుస్తీ పడితే శారీరక శ్రమ లేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ విషయాన్ని తెలుసుకొని క్రీడలపట్ల ఆసక్తి పెంచుకొని సాధన చేస్తున్నా. ఇలా నిత్యం క్రీడల్లో సాధన చేయడం వల్ల ఆరోగ్యవంతంగా ఉంటున్నాం. తమిళనాడులోని పాండిచ్చేరిలో పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వహించిన జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నా. ఈ క్రీడల్లో పాల్గొన్న నాకు మంచి గుర్తింపు వచ్చింది. ఇదే స్ఫూర్తితో వాలీబాల్‌లో దేశానికి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేస్తా.

– *పూజిత, 9వ తరగతి*

జానపద కళలకు జీవం

- ప్రదర్శనలకు సాంస్కృతికశాఖ శ్రీకారం
- నేడు మహబూబ్‌నగర్‌లో
- రేపు వనపర్తి, నాగర్‌కర్నూల్‌లో..

న్యూస్‌టుడే, వనపర్తి పట్టణం

రోజురోజుకూ విస్తరిస్తున్న పాశ్చాత్య విష సంస్కృతితో పల్లె ప్రాంతాలు కళ తప్పుతున్నాయి. సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక అంశాలెన్నింటికో నిలయాలుగా ఉండే జానపదాలు కనుమరుగవుతున్నాయి. ప్రోత్సాహం, పోషణలేని కారణంగా పల్లె ప్రజల జీవన విధానంలో పెనవేసుకొన్న జానపద కళలు ప్రస్తుతం మచ్చుకైనా కనిపించడం లేదు. అంతరించిపోతున్న కళల పరిరక్షణకుతోడు వాటి ప్రాశస్త్యాన్ని చాటి చెప్పేందుకు జానపద కళాకారుల సంఘం సౌజన్యంతో రాష్ట్ర సాంస్కృతికశాఖ ప్రదర్శనలకు శ్రీకారం చుట్టింది.



డప్పు కళలో శిక్షణ పొందుతున్న కళాకారులు

విభిన్న ప్రదర్శనలు.. : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం 2015 నుంచి ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని 31 జిల్లాల్లో ప్రభుత్వం జానపద ప్రదర్శనల కార్యక్రమాలు చేపడుతోంది. ఈనెల 22న గద్వాలలో జానపద కళా ప్రదర్శనలు నిర్వహించగా.. వనపర్తి జిల్లా ఏర్పాటు అనంతరం తొలిసారిగా జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి చొరవతో 29న జిల్లా కేంద్రంలో కళాప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శనల్లో భాగంగా జిల్లాలోని ఆయా కళలకు సంబంధించిన 200 దాకా కళాకారులు విభిన్న ప్రదర్శనలను నిర్వహించనున్నారు.

జానపద ప్రదర్శనల్లో కొన్ని.. : జిల్లాలో నేటికీ కొందరు కళాకారులు అక్కడక్కడా అపుడప్పుడు కళలను ప్రదర్శిస్తూ కళాభిమానాన్ని చాటుకుంటున్నారు. వనపర్తి జిల్లాలో కళలు, కళాకారులకు కొదవ లేదు. జిల్లాలో విభిన్న జానపద కళలు పోషించే కళాకారులున్నారు. పలు కార్యక్రమాల సందర్భంగా వాటిని ప్రదర్శిస్తూ కళాతృష్ణను చాటుకుంటున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జానపద కళలను ఈ ప్రాంత కళాకారులు పోషిస్తున్నారు. బోనాలు, కోలాటం, బతుకమ్మ, బొడ్డెమ్మ, డప్పు, గిరిజన, కుర్వ డోలు-ఒగ్గు కథ, బైండ్ల జమిడిక, బుర్రకథ, హరికథ, తంబూర, వివిధ రకాల భజనలు, పీర్లు, వీధి నాటకాలు, గంగిరెద్దులు, బుడుబుక్కల, పిట్టల దొర, హరిదాసులు, చెంచు, గోండు, యక్షగానం, చింతల భజనలు ప్రదర్శిస్తుంటారు.

చరిత్రకు ప్రతిబింబం.. : పల్లె ప్రాంతాల సంస్కృతీసంప్రదాయాలు, చరిత్రకు ప్రతిబింబంగా ఉండే కళాప్రదర్శనలకు అవకాశం కల్పించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రదర్శించే వివిధ జానపద కళల ప్రదర్శనలకు వయసుతో సంబంధం లేకుండా ఆసక్తి ఉన్న అన్ని వయసుల వారు పాల్గొని ప్రదర్శించే అవకాశముంది. కళాకారులు పేర్లను, ప్రదర్శించే అంశాలను సంబంధిత అధికారుల వద్ద నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈనెల 29న సాయంత్రం 5 గం.లకు వనపర్తి కలెక్టర్ కార్యాలయం వద్ద నుంచి జానపద కళాప్రదర్శన, ఊరేగింపు ప్రారంభమవుతుంది. అనంతరం సాయంత్రం 6 నుంచి 10 గం.ల దాకా జానపద కళానృత్యాలు, ప్రదర్శనలు నిర్వహిస్తారు.



కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి.. : జానపద కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. గ్రామాల్లోని జానపద కళాకారులు ఎలాంటి ఆధారం లేకుండా వృత్తి కళలను పోషించేవారు లేక వారి జీవనం దుర్భరంగా మారింది. 50 ఏళ్లు నిండిన వృద్ధ కళాకారులకు రూ.5వేల పింఛను వర్తింపజేయాలి. వారి జీవనోపాధికి వివిధ పథకాల్లో అవకాశం కల్పించాలి. కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలందించాలి. కళలను పెంపొందించేందుకు ప్రభుత్వమే జిల్లాకో ఆడిటోరియం ఏర్పాటు చేయాలి. బస్సుపాసుల వసతి కల్పించాలి.

– **దప్పుస్వామి, జానపద కళాకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు**



ఉద్యోగావకాశాలు కల్పించాలి.. : తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి జానపద కళాకారుడికి తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యోగావకాశాలు కల్పించాలి. రాష్ట్రవ్యాప్తంగా 550 మంది కళాకారులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలను కల్పించారు. మిగిలిన కళాకారులకు అవకాశం కల్పించాలి.

– **చీర్ల నాగేంద్రం, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు**



కళలను ప్రోత్సాహాన్ని ఇవ్వాలి : జానపద కళలలను ప్రోత్సహించాలి. వనపర్తిలో జానపద కళాకారుల కోసం ప్రత్యేకంగా ఆడిటోరియం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం ఈ కళలపై నేటితరం వారికి ప్రత్యేక శిక్షణను ఇప్పించి మరుగున పడిన జానపదాలను వెలుగులోకి తేవాలి.

– **సురేందర్‌గౌడు, సీనియర్ జానపద కళాకారుడు**



కళాభ్యున్నతిని సద్వినియోగం చేసుకోవాలి.. : ప్రభుత్వం కళాభ్యున్నతి కోసం చేపట్టే ప్రతీ అంశాన్ని కళాకారులు అందిపుచ్చుకోవాలి. చరిత్ర, సంస్కృతికి ప్రతిరూపాలుగా ఉన్న కళల నుంచి ఎన్నో ప్రయోజనాలున్నాయి. వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత మనంతరిపైనా ఉంది.

– **శ్వేతామహంతి, వనపర్తి జిల్లా కలెక్టర్**

ఆదుకొన్న పాల పరిశ్రమ



పాల ప్రగతి కేంద్రం కొనుగోలు చేసిన ఆవులు, చిత్రంలో షెడ్డు

- కూలీ బతుకును మార్చిన వైనం
- కరవులో లాభాల పంట
- పశువుల పెంపకంతో ఊరట

ఉమ్మడి జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితులు రైతులను అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాలు కురుస్తాయో లేవోనన్న ఆందోళనతో కొందరు రైతులు అసలు పంటలనే సాగు చేయలేదు. తొలకరిలో కురిసిన వర్షాలను చూసి కొందరు రైతులు పంటలను సాగు చేసినా.. పైరు ఎదిగే దశలో వరుణుడు ముఖం చాటేశాడు. దీంతో పంటలు ఎండిపోయి రైతులు నష్టాల పాలయ్యాడు. ఈ నేపథ్యంలో కొందరు రైతులు పాడి పశువులనే నమ్ముకొని లాభాలను సాధిస్తున్నారు. తాడూరు మండలం యాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పేద కూలీ కరవులోనూ పాడి పశువులతో లాభాలను ఆర్జిస్తూ మిగిలిన రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

న్యూస్‌టుడే, నాగర్‌కర్నూల్

తాడూరు మండలంలోని యాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జమదగ్ని, బాలమ్మ దంపతులది పేద కుటుంబం. భార్యాభర్తలిద్దరూ అదే గ్రామంలోని ఓ రైతు దగ్గర కూలీ పనులు చేసేవారు. గ్రామంలోకి ఓ రోజు ఇందిరా క్రాంతి పథం(ఐకేపీ) వారు వచ్చి పాలప్రగతి కేంద్రాలు, పాడి రైతుల విజయగాథల గురించి వివరించారు. ఈ మాటలు భార్యభర్తల్లో ఆలోచనలను రేకెత్తించాయి. పాడి పరిశ్రమను స్థాపించి పాల విక్రయం ద్వారా లాభాలను సాధించాలని నిర్ణయం తీసుకొన్నారు. వారికి 30 గుంటల భూమి ఉంది. ఐకేపీ ద్వారా రుణాన్ని తీసుకొన్న ఈ దంపతులు వారి 30 గుంటల భూమిలో పాల ప్రగతి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 2013లో 46 పాల ప్రగతి కేంద్రాల యూనిట్లను మంజూరు చేశారు. ఇందులో చాలావరకు పక్కాదారి పట్టాయి. మరికొన్నింటిని అమ్మేసుకొన్నారు. ఒక్క తాడూరు మండలంలోని యాదిరెడ్డిపల్లిలో ఆ దంపతులు ఏర్పాటు చేసుకొన్న యూనిట్ మాత్రమే విజయవంతంగా కొనసాగుతోంది. ఐకేపీ సహకారంతో వీరు 2013లో పాల ప్రగతి కేంద్రం ద్వారా రూ.6 లక్షల రుణం తీసుకొచ్చారు. ఇందులో రూ.3.75 లక్షల బ్యాంకు రుణం, 2.25 లక్షల రాయితీ ఉంది. వీటితో తమ 30 గుంటల స్థలంలో షెడ్డును నిర్మించుకొని అయిదు ఆవులను కొనుగోలు చేశారు. పాలను నాగర్‌కర్నూల్‌లోని పాల కేంద్రంలో విక్రయిస్తున్నారు. దీని ద్వారా వచ్చే డబ్బుతో బ్యాంకు రుణాన్ని తీర్చేశారు. అనంతరం వచ్చిన లాభాలతో మరో 10 ఆవులను కొనుగోలు చేశారు. వీటి ద్వారా ప్రస్తుతం నెలకు రూ. 35 వేల నుంచి రూ.50 వేల వరకు ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.

వచ్చిన లాభాలతో పంట సాగు

కూలీ పనులు మానేసి పాల ప్రగతి కేంద్రం రుణం ద్వారా అవులు కొనుగోలు చేసిన తరవాత దానిపైనే ఆ కుటుంబం దృష్టి సారించింది. బ్యాంకు రుణం తీర్చడంతో వారి 30 గుంటల భూమిలో బోరు వేశారు. నీళ్లు పడటంతో పక్కనే ఉన్న రెండు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని ఆ దంపతులిద్దరూ వ్యవసాయం చేస్తున్నారు. ప్రస్తుతం ఆ పొలంలో వరి పంటను సాగు చేస్తున్నారు. పాలను విక్రయించగా వచ్చిన లాభంతో షెడ్డు ఆవరణలో బోరుబావిని తవ్వించుకున్నాడు. బోరుబావిలో నీరు పుష్కలంగా ఉండటంతో తమకు కరవుపై చింత అస్సులు లేదు అని ఆ దంపతులిద్దరూ ఆనందంగా చెబుతున్నారు. ఇలా పాడి పరిశ్రమ కూలీల జీవితాన్నే మార్చివేయగా.. బాల కార్మికుడిగా ఉన్న తమ కుమారుడిని నాగర్‌కర్నూల్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలకు పంపిస్తుండటం గమనార్హం. సుమారు 5 నుంచి 15 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్న రైతులు కరవు కారణంగా నష్టాలపాలవుతుండగా.. కూలీ పనులు చేసిన వ్యక్తులు పాడి పరిశ్రమ ద్వారా లాభాలను సాధించి సమర్థవంతంగా పంటల సాగును చేపట్టడం ఈ ప్రాంత రైతులు, ఇతరులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రస్తుతం కరవు ఛాయలు నెలకొన్న దృష్ట్యా కొన్ని పశువులను కొనుగోలు చేసి పాడి పరిశ్రమను నమ్ముకొంటే లాభాలను సాధించొచ్చని ఆ దంపతులు పేర్కొంటున్నారు.



లాభాలను ఊహించలేదు : నేను, నా భర్త నిత్యం కూలీ పనులకు వెళ్తేగానీ కుటుంబం గడిచేది కాదు. కొన్ని సందర్భాల్లో పస్తులూ ఉన్నాం. గ్రామంలోకి వచ్చిన ఐకేపీ అధికారుల మూలంగా పాడి పరిశ్రమపై దృష్టి సారించాం. పాల ప్రగతి కేంద్రంపై తీసుకున్న రుణంతో షెడ్డును ఏర్పాటు చేసి అయిదు గేదెలను కొనుగోలు చేశాం. పాలను విక్రయించగా వచ్చిన లాభంతో రుణాన్ని చెల్లించాం. అనంతరం మరో పది గేదెలను కొనుగోలు చేశాం. షెడ్డు ఆవరణలోనే బోరుబావిని తవ్వించాం. షెడ్డుపక్కనే గల రెండు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని వరి పంటను సాగు చేస్తున్నాం. పాడి పరిశ్రమ ద్వారా లాభాలను సాధిస్తూ సొంత కాళ్లపై నిలబడతామని ఊహించలేదు.

– **బాలమ్మ, యాదిరెడ్డిపల్లి, తాడూరు మండలం**



పేదలను ఆదుకుంటోంది : ప్రస్తుతం కరవు కారణంగా ఎన్ని ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నా.. పంటలను సాగు చేసుకోలేక రైతులు నష్టాల పాలవుతున్నారు. ఈ పరిస్థితుల్లో పాడి పరిశ్రమ పేదలనూ ఆదుకుంటుంది. పేద కుటుంబాల వారు, కూలీలు పాలప్రగతి కేంద్రాన్ని ఉపయోగించుకోవడం వల్ల కరవు కాలంలోనూ స్థిరమైన జీవనోపాధి లభిస్తుంది. అవగాహన లేకే పాల ప్రగతి కేంద్రాలను ఎవరూ సద్వినియోగం చేసుకోవడంలేదు. ఈ కేంద్ర పేదలను ఆదుకుంటుంది. ప్రతిఒక్కరూ దీనిపై దృష్టి సారిస్తే మంచి లాభాలతో కుటుంబాన్ని పోషించుకోవచ్చు.

– **అనిల్, ఏపీఎం, కల్వకుర్తి**



కౌలుకు తీసుకొన్న పొలంలో వరి నాట్లు వేస్తున్న దృశ్యం

హాయ్! బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయజం = చందనం

చిలిపి ప్రశ్న
సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న



ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1




2

అదిఎవరు?



పైనున్న గణపతిని పోలిఉన్న దేవరు?

a




b



c



ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.



గ్రాఫిక్: **పార్థు**

మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

మేం ఎక్కడ తయారయ్యామన్నది దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్న మాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!

టీచర్: రామూ! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?
రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!



టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?
కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- **తోట తిరుపతిరావు,** విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- సంగనబట్ల రామకిష్టయ్య

జవాబులు: ఒకే ప్రశ్న: 5.62 గ్రాములు
చిలిపి ప్రశ్న: 'ముద్ర'
చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి
అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1

నిధుల విడుదలలో జాప్యం



పేట : పల్లా ఎస్సీ కాలనీలో నిర్మించిన సీసీ రహదారి, మురుగు కాలువ

● పట్టణ ప్రాంత అభివృద్ధికి ఆటంకం

● పురపాలికలకు మంజూరుకాని ఎస్సీ ఉప ప్రణాళిక పైకం

న్యూస్‌టుడే, నారాయణపేట

పట్టణ ప్రాంతాల్లోని ఎస్సీ వాడల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఏటా మంజూరు చేస్తున్న ఎస్సీ ఉప ప్రణాళిక నిధుల విడుదల జాప్యంతో జిల్లాలోని మహబూబ్‌నగర్, నారాయణపేట పురపాలికల్లో ఎస్సీ వాడల్లో అభివృద్ధికి ఆటంకంగా మారుతోంది. పురపాలికల్లోని ఎస్సీ వాడల్లో మురుగు కాల్వలు, అంతర్గత రహదారుల నిర్మాణంతో పాటు ఆయా వాడల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఏటా జనాభా ప్రాతిపాదికన ఉప ప్రణాళిక నిధులను మంజూరు చేస్తుండగా జిల్లా కేంద్రం, నారాయణపేట పురపాలికలకు రెండు సంవత్సరాలుగా మంజూరైన నిధుల విడుదల సక్రమంగా కాకపోవడంతో ఎస్సీ వాడల్లో అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారింది.

2017–18కి మంజూరైన ఎస్సీ ఉప ప్రణాళిక నిధుల వివరాలు

పురపాలిక	ఎస్సీ జనాభా	నిధులు (రూ. లక్షల్లో..)
మహబూబ్‌నగర్	16,475	384.43
నారాయణపేట	4388	102.39
జడ్చర్ల	3429	80.01

ఏటా మంజూరైన ఉప ప్రణాళిక నిధులను మార్చి లోపు వినియోగించుకుని కొత్తగా మళ్లీ ప్రతిపాదనలు పంపాల్సి ఉండగా, నారాయణపేట పురపాలికలో 2015-16 సంవత్సరానికి మంజూరైన నిధుల తర్వాత మళ్లీ రెండేళ్లుగా ఎస్సీ ఉప ప్రణాళిక నిధుల విడుదల జాడ లేదు. 2016-17 కుగాను జిల్లాకేంద్ర పురపాలికకు రూ. 186.16 లక్షలు, నారాయణపేటకు రూ. 49.58 లక్షలు మంజూరైనా నిధులు విడుదల కాలేదని ఆ పురపాలికల ఇంజినీర్లు చెబుతున్నారు.

నిధులు మంజూరైనా

మహబూబ్‌నగర్, నారాయణపేట, జడ్చర్ల పురపాలికల్లోని ఎస్సీ వాడల అభివృద్ధి కోసం తాజా సంవత్సరానికిగాను పుర అధికారులు ప్రతిపాదనలు పంపగా రెండు నెలల క్రితం నిధులు మంజూరయ్యాయి. కాని నేటికి ఆ నిధుల్లో నయాపైసా విడుదల కాకపోవడంతో ఎస్సీ వాడల్లో పురపాలికకు మంజూరైన ఇతర సాధారణ నిధులతో అవసరమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఉప ప్రణాళిక నిధులు నిర్ణీత గడువులో విడుదలైతే ఎస్సీ వాడల్లో పూర్తి స్థాయిలో అంతర్గత రహదారులు, మురుగు కాల్వల నిర్మాణాలతో పాటు ఆయా కాలనీల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. అధికారులు పంపిన ఎస్సీ వాడల ప్రతిపాదనలకు సకాలంలో మోక్షం కలిగి పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ వర్గాలు నివసించే ప్రాంతాలు ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంది.

పనులు ఆలస్యం

ప్రభుత్వం ఎస్సీ ఉప ప్రణాళిక నిదులను మంజూరు చేసి సకాలంలో విడుదల చేయకపోవడంతో పట్టణ ప్రాంత ఎస్సీ వాడల్లో అభివృద్ధి పనులకు ఆటంకంగా మారుతోంది. గతంలో మంజూరైన నిధులు సైతం ఆలస్యంగా విడుదల కావడంతో చివరి సమయంలో పనులను ప్రారంభించాల్సి వచ్చింది.

- ఖాజాహుస్సేన్, ఏఈ ,
నారాయణపేట, పురపాలిక కార్యాలయం



మాట్లాడుతున్న రామాంజనేయులుగౌడ్

బీసీలకు వందశాతం రాయితీపై రుణాలు ఇవ్వాలి

మక్తల్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్‌ను బలోపేతం చేసి బీసీలకు వందశాతం రాయితీపై రుణాలు ఇవ్వాలని బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులుగౌడ్ డిమాండ్ చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషాగా రిజర్వేషన్లు ప్రకటించాలని కోరారు. మక్తల్‌లో ఆదివారం నిర్వహించిన బీసీ కులాల ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుల వృత్తులతో సంబంధం లేని వ్యాపారాలకు ఆర్థిక సాయం అందించాలన్నారు. బీసీలు కులాల వారీగా విడిపోకుండా ఐక్యంగా ఉద్యమించి హక్కులు సాధించుకోవాలన్నారు. బీసీల ఐకమత్యం కోసం నాలుగేళ్లుగా కృషి చేస్తున్నామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో బీసీల ఐక్యత సత్తా చాటుతామన్నారు. అనంతరం బీసీ కులాల ఐక్య వేదిక మండల కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో డివిజన్ శాఖ ఉపాధ్యక్షులు యాదగిరి, రంగప్ప, ఎన్‌స్వామి, కృష్ణయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఉద్యమాన్ని తీవ్రతరం చేద్దాం

ఊట్కూరు, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక సెలవు నిరసనను తీవ్రతరం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.బాలస్వామి , కార్యదర్శి నాగరాజు కోరారు. వారు ఆదివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద మండలాధ్యక్షుడు గోవర్ధన్ ఆధ్వర్యంలో ఖిలాఫత్ దివస్ గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. కాంట్రిబ్యూషనరీ పెన్షన్ విధానం అస్తవ్యస్తంగా ఉందని, దీంతో ఉద్యోగులకు అవస్థలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త విధానం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని, పాత విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీపీయూఎస్, పీఆర్టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సామూహిక సెలవు కార్యక్రమానికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ తిరుపతయ్య, ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సాగునీటి హక్కుల సాధన ఉద్యమాలకు సమాయత్తమవ్వండి



శంకర్‌ప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లా సాగునీటి హక్కుల సాధన ఉద్యమాలకు అన్నదాతల పక్షాన పార్టీ శ్రేణులు సమాయత్తమవ్వాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తైలం శంకర్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఆత్మకూరులో ఆదివారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం భీమా మొదటి, రెండో దశల ఎత్తిపోతల పథకాల తరహాలోనే ముందస్తుగా జూరాల వరదనీటిని మక్తల్, నారాయణపేట, కొడంగల్, పాలమూరు, జడ్చర్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల బీడు పొలాలకు తరలించాలని, అనంతరం రెండో దశగా శ్రీశైలం నిలువ నీటిని నాగర్‌కర్నూల్, వనపర్తి, కల్వకుర్తి, జడ్చర్ల నియోజ వర్గాలకు తరలించాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి జూరాల వరదనీటిని తరలించేందుకు ఉద్దేశించిన సాగునీటి పథకం సర్వేకు ఆదేశాలు జారీ చేసి నిధులను సైతం సమకూర్చినా ప్రస్తుత ప్రభుత్వం ఈ పథకాన్ని విస్మరించడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, కార్యదర్శి రాగి వేణు, మండల అధ్యక్షులు మొగిలి గంగాధర్‌గౌడ్, మండల నాయకులు రహిమతుల్లా, వెంటకన్న, షబ్బీర్, గంగ, వార్డు సభ్యులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అమరచింత : పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా విభజించాలని కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్ అన్నారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు అయూబ్‌ఖాన్, తిరుపతయ్య పాల్గొన్నారు.

భాజపాతో తెరాసకు లోపాయికారి ఒప్పందం : కాంగ్రెస్

- పాలమూరు పథకానికి తూట్లు
- కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్‌రెడ్డి

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : రాజకీయాల్లో ఏ పార్టీ అయిన బాహాటంగా ఉండాలని రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో భాజపా అభ్యర్థికి తెరాస ఓటు ఎందుకు వేశారో సైద్ధాంతిక, రాజకీయ కారణాలు చెప్పాలని , భాజపాతో తెరాసకు ఉన్న రహస్య ఒప్పందం ఏంటో ప్రజలకు తెలియజేయాలని కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జైపాల్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ.. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పునఃప్రారంభించాలని తెరాస తప్ప అన్ని పార్టీలు, రైతులు కోరడంతో పాటు నిరసన కార్యక్రమాలు, పాదయాత్ర చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని పక్కన పడేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కాకుండా సొంత పార్టీ ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రిని కలవడానికి అనుమతి లభించడం లేదన్నారు. డిండి ప్రాజెక్టు ఉన్న 2 టీఎంసీల నీటిని దారి మళ్లించడాన్ని ఖండించారు. పాలమూరు పథకానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలో జూరాల, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ పార్టీ హయాంలో నిర్మించడం జరిగిందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులు ప్రజల కోసమా? గుత్తేదారులకా ముఖ్యమంత్రి ప్రజలకు చెప్పాలని కోరారు. తెరాస ఎన్నికల్లో ఇచ్చిన మూడెకరాల భూమి, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ హామీలను నేరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి సరాఫ్ కృష్ణ, కెంచి నారాయణ, డా.మల్లికార్జున్ శరణ్‌నాయక్, లక్ష్మణ్, కుంటిమారి అశోక్ పాల్గొన్నారు.

పేట పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల వాగ్వాదం

నారాయణపేట, న్యూస్‌టుడే : నారాయణపేట పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఇద్దరు పోలీసులు పరస్పర వాదనలకు దిగడం వివాదాస్పదంగా మారింది. వినాయక చవితి వేడుకల బందోబస్తుకు వచ్చిన ఏఆర్ పోలీసులకు ఆదివారం ఏర్పాటు చేసిన భోజనం విషయంలో తలెత్తిన చిన్న విషయమే ఇద్దరు పోలీసుల మధ్య వాగ్వాదానికి దారి తీసింది. నారాయణపేటలో జరిగే వినాయక నిమజ్జన ఉత్సవాలకు ఒకరోజు ముందు పట్టణంలో పోలీసు బందోబస్తుకు వందల మంది పోలీసులు రావడం జరుగుతుండగా, ఈ సారి జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో నిమజ్జన ఉత్సవాల కంటే ముందుగానే దాదాపు 80 మంది వరకు ఏఆర్ పోలీసులు బందోబస్తుకు వచ్చారు. బందోబస్తుకు వచ్చిన పోలీసులకు నిత్యం భోజన వసతిని స్థానిక పోలీసులే పురమాయిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసులకు భోజనాన్ని స్థానిక స్టేషన్‌కు చెందిన ఓ పోలీసు ఏర్పాటు చేశారు. భోజనం రుచిగా లేదంటూ బందోబస్తుకు వచ్చిన ఓ పోలీసు అధికారి స్థానిక పోలీసును నిలదీశారు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య మాటామాట పెరిగి వాగ్వాదానికి దారి తీసింది. పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే గొడవపడటాన్ని స్టేషన్ ముందు నుంచి వెళ్లే సామాన్య జనం చూసి విస్తుపోయారు. ఈ విషయమై న్యూస్‌టుడే స్థానిక ఎస్‌ఐ మధుసూదన్‌గౌడ్‌ను వివరణ కోరగా భోజనం బాగా లేదని బందోబస్తుకు వచ్చిన పోలీసుఅధికారి, స్టేషన్‌కు చెందిన మరో పోలీసు ఇద్దరు ఒకరినొకరు గొడవపడినట్లు తెలిసిందన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ : 9 రాయితీ గొర్రెలు మృతి



జాతీయ రహదారిపై మృతి చెందిన గొర్రెలు

మానవపాడు, న్యూస్‌టుడే : జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు ఢీకొని ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసిన గొర్రెలు మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఏఎస్‌ఐ వేమన్న కథనం ప్రకారం.. మానవపాడుకు చెందిన గొల్లరాముడు, గొల్ల శ్రీనుకు చెందిన గొర్రెలు మానవపాడు అడ్డరోడ్డు సమీపంలో జాతీయ రహదారి కింద ఉన్న గడిని మేస్తున్నాయి. సాయంత్రం గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కర్నూల్ నుంచి గద్వాలకు వెళ్తోంది. అడ్డరోడ్డు వద్దకు రాగానే ఒక్కసారిగా బస్సు డ్రైవర్ గట్టిగా హారన్ కొట్టారు. రహదారి పక్కనే గడ్డిని మేస్తున్న గొర్రెలు ఒక్కసారిగా భయంతో రోడ్డుపైకి పరుగులు పెట్టాయి. అప్పటికే బస్సు అతివేగంగా ఉండటంతో గొర్రెలపై నుంచి బస్సు వెళ్లింది. దీంతో 9 గొర్రెలు అక్కడిక్కడే మృతి చెందాయి. రెండు గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో గొల్ల శ్రీనుకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

వినాయకుడి ఉత్సవాల్లో అపశ్రుతి

విద్యుదాఘాతంతో ఏడుగురికి గాయాలు

కందనూలు, న్యూస్‌టుడే : వినాయకుని ఉత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకున్న సంఘటన ఆదివారం నాగర్‌కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై పురుషోత్తం, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. తూడుకుర్తి గ్రామంలోని చర్చి సమీపంలో గత శుక్రవారం వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొందరు యువకులు ఇనుప రాడును పాతుతుండగా పైనగల 11 కేవీ విద్యుత్తు తీగలు తగిలాయి. దీంతో గ్రామానికి చెందిన రవి, వెంకటేష్, సిద్దు, శివకుమార్, రాజ్‌కుమార్, కురుమూర్తి, రాఘవేందర్ అనే యువకులు విద్యుదాఘాతానికి గురై గాయపడ్డారు. గ్రామస్థులు వెంటనే వారిని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇందులో రాఘవేందర్ అనే యువకుడి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం పాలమూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పురుషోత్తం చెప్పారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఎస్సై పేర్కొన్నారు.

TENTH Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x} + 2$ ii) $5x^{1/3} + 3$

iii) $4x^{-1} + \frac{1}{x^2}$ iv) $1 + x^2 + x^3 + x^4 + ...$

v) $\sqrt{-2}\,x^2 + 5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2 + 5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x) = x^2 + 2x + 1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x + 5$, $\sqrt{3}\,y - 2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) $x^2 + 2x + 3$ ii) $\sqrt{2}\,x + 5$

iii) $\frac{3}{5}x^3 + \frac{2}{7}x^2 + \frac{1}{3}x + 4$

ప్రతిభ

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2 - 2x + 3$, $5y^2 - \sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3 + 1$, $5p^3 + \frac{1}{3}p + \sqrt{2}\,p + 8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + ... + a_{n-1}x + a_n$ where $a_0, a_1, a_2, ... a_n$ are real numbers and $a_0 \neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax + b$ where a, b are real numbers and $a \neq 0$.

★ Quadratic polynomial as $ax^2 + bx + c$ where a, b and c are real number and $a \neq 0$.

★ Cubic polynomial as $ax^3 + bx^2 + cx + d$ where a, b, c, d are real numbers and $a \neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a \neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ the condition $a \neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x) = bx^4 + cx^3 + dx^2 + ex + f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the polynomial of degree 5 i.e, $p(x) = ax^5 + bx^4 + cx^3 + dx^2 + ex + f$ it is necessary to write $a \neq 0$.



Writer:
V. Padma Priya
Senior Teacher

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x) = x^2 - 8x + 12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x) = x^2 - 8x + 12$

$p(2) = 2^2 - 8 \times 2 + 12$

$= 4 - 16 + 12 = 0$

$p\left(\frac{1}{2}\right) = \left(\frac{1}{2}\right)^2 - 8\left(\frac{1}{2}\right) + 12$

$= \frac{1}{4} - 4 + 12 = \frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x) = x^2 - 8x + 12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x = \frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form $ax^2 + b$ has no real zeros.

Ex: $2x^2 + 5$ has no real zeros

As $x = \pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a + b)^2$ or $(a - b)^2$ has one zero.

Ex: $x^2 - 4x + 4$ It can be written as $(x - 2)^2$, has one zero, x = 2.

Ex: $x^2 + 6x + 9$

It can be written as $(x + 3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, $ax^2 + bx + c$ has no real zeros if $4ac > b^2$

For ex: $2x^2 + 3x + 5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac = 4 \times 2 \times 5 = 40 > 9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$= \frac{1}{2} \times l \times b \times h$ and hypotenuse

$= \sqrt{b^2 + h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r = 132$

$\Rightarrow 2 \times \frac{22}{7} \times r = 132$

$\Rightarrow r = \frac{132 \times 7}{2 \times 22} = 21c\,m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $= \frac{3 \times 21}{5}$ cm

∴ Area of the rectangle $= \frac{3 \times 21}{5} \times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $= \frac{1}{4} \times 2960 = 740$

∴ First number $\times \frac{5}{9} = \frac{740 \times 25}{100}$

$\Rightarrow$ First number $= \frac{740}{4} \times \frac{9}{5} = 333$

∴ 30% of 333 $= \frac{333 \times 30}{100} = 99.9$

8-3; Side of a square $= \frac{\text{Perimeter}}{4} = \frac{56}{4} = 14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $= \frac{\text{Area}}{\text{Breadth}} = \frac{96}{8} = 12$ cm

∴ Second side of the triangle =12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$= \sqrt{6^2 + 8^2} = \sqrt{36 + 64} = \sqrt{100} = 10$ cm

కరెంట్ అఫైర్స్

ప్రతిభ



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)
   ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
   సి) మోహసిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?
   ఎ) చైనా బి) అమెరికా
   సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?
   ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
   సి) ఉత్తరాఖండ్ డి) అసోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)
   ఎ) లిబియా బి) సిరియా
   సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?
   ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
   సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?
   ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
   సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?
   ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
   సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)
   ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
   సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)
   ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
   సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?
   ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
   సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక దుర్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతి వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)
   ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
   సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
   ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
   సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)
   ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
   సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).
   ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
   సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజింగ్ నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)
   ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్టువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?
   ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
   సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?
   ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
   సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?
   ఎ) 192.9 బిలియన్ డాలర్లు
   బి) 292.9 బిలియన్ డాలర్లు
   సి) 392.9 బిలియన్ డాలర్లు
   డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?
   1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
   2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతర రంగాల్లో కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
   3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)'గా నామకరణం చేసింది.
   4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.
   ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?
   ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
   సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?
   ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
   సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్




- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్న ప్రటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?
   1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
   2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
   3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
   4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.
   ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
   1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
   2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
   3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
   4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.
   ఎ) 1, 2 బి) 1, 2, 3
   సి) 1, 3, 4 డి) పైవన్నీ

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకు ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయిరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

జవాబులు

1-ఎ	6-ఎ	11-డి	16-ఎ	21-ఎ
2-బి	7-ఎ	12-ఎ	17-సి	22-డి
3-డి	8-బి	13-ఎ	18-సి	23-డి.
4-సి	9-సి	14-ఎ	19-డి	
5-బి	10-బి	15-సి	20-డి	



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్

మిల్లు కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి

ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని బియ్యం, దాల్ మిల్లుల్లో పని చేస్తున్న కార్మికుల వేతనాలను పెంచాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని సంఘ కార్యాలయంలో మిల్లు కార్మికుల జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లు కార్మికులు సంవత్సరాల తరబడి చాలీచాలని వేతనంతో పని చేస్తున్నారని అన్నారు. కనీస వేతనం రూ.18 వేలుగా నిర్ణయించాలని కోరారు. కార్యక్రమంలో రైస్ మిల్ కార్మికుల సంఘం నాయకులు లక్ష్మయ్య, దాసు, శంకర్, సతీష్, చెన్నయ్య, శ్రీను పాల్గొన్నారు.

నేటి నుంచి

ఎంవీఎస్‌లో ఎన్‌సీసీ ప్రవేశాలు

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ ప్రథమ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు ఈ నెల 28, 29 తేదీల్లో ఎన్‌సీసీ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డా.విజయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 28న దేహదారుఢ్య పరీక్షలు, 29న మౌఖిక పరీక్షలుంటాయని వివరించారు. ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకావాలని సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 నా షో నా ఇష్టం రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)

★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా.7:30)

★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా.10:30)

★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా.4:00, రా.9:00)

★ ఆయుష్ (ఉ.9:30)

★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)

★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)

★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)

★ హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)

★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా.7:00)

★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా.9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూంది, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బురిటో, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC (TTD): **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO: **ఉదయం:** 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షాలిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

పత్తిలో గులాబి రంగు పురుగు నివారణ

ప్రస్తుతం పత్తి 50నుంచి 65రోజుల దశలో ఉంది. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గులాబి రంగు పురుగు (రెక్కల పురుగు) ఉనికిని గమనించటం జరిగింది. ఈ పురుగు గత రెండు సంవత్సరాలుగా బీటీ పత్తినికూడా ఆశించి నష్టపరుస్తోంది. కాబట్టి ఈ పురుగు ఉధృతిని తెలుసుకొని సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి పురుగులను నివారించాల్సిన అవసరం ఉందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

గులాబిరంగు పురుగు: తల్లి పురుగులు లేత ఆకుల అడుగు భాగాన, లేత కొమ్మల పైన, పూమొగ్గల పైన, లేత కాయల పైన, రక్షక పత్రాల పైన గుడ్లను గుంపులుగా లేదా విడివిడిగా పెడతాయి. ఈ గుడ్ల నుంచి బయటకు వచ్చిన కంటికి కనిపించని చిన్న లార్వాలు పూమొగ్గ లోనికి తొలుచుకుపోయి లోపల పదార్థం తిని వాటిని గుడ్డిపూలుగా మార్చుతాయి. పురుగు కాయ లోనే ఉండి గింజలను తినటం ద్వారా దూది రంగు, నాణ్యత పూర్తిగా దెబ్బ తింటాయి. పురుగు లార్వా దశ మొత్తం కాయ లోనే గడపటం వల్ల కాయ పగిలిన తర్వాత మాత్రమే నష్టాన్ని గుర్తించగలం. ఈ పురుగు నష్టాన్ని గుర్తించటానికి పొలం లోని గుడ్డి పూలను, కాయలను తెరిచి లోపలి భాగాన్ని చూస్తే లోపల గులాబిరంగు గొంగళి పురుగును గమనించవచ్చు.



పత్తిని ఆశించిన గులాబి రంగు పురుగులు

చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు: పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించటానికి ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలను అమర్చి బుట్టలో వరుసగా మూడు రోజులు 7-8 తల్లి రెక్కల పురుగులు పడటం గమనించితే లేదా 10 శాతం గుడ్డిపూలు గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలు పెట్టుకుంటే పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చు. పురుగు నష్టపరిమితి స్థాయి దాటిన వెంటనే 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. అవసరమయితే క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారీ చేయాలి. పంట కాలంలో ఒకటి రెండుసార్లు మాత్రమే సింథటిక్ పైరిత్రాయిడ్స్ మందులైన సైపర్‌మెత్రిన్ 25 శాతం 1 మి.లీ లేదా లామ్డాసైహాలోత్రిన్ 5 శాతం 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి. పంట మార్పిడి పద్ధతిని ప్రతి రెండు మూడేళ్లకోసారి విధిగా పాటించాలి. తక్కువ కాలపరిమితి గల రకాలను ఎంపిక చేసుకొని సకాలంలో విత్తుకోవటం ద్వారా గులాబిరంగు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చు. పత్తి పంట దగ్గర్లో బెండ పంట లేకుండా చూసుకోవాలి. గట్ల మీద, చుట్టూ కలుపు మొక్కలు లేకుండా తీసెయ్యాలి. నీటి వసతి ఉన్నప్పటికీ పత్తిని ఏడు నెలలకు మించి సాగు పొడిగించ కూడదు. నీటి వసతి ఉన్న చోట రెండో పంటగా ఇతర ఆరుతడి పంటలను సాగు చేయటం ఉత్తమం. పత్తి మోళ్లను చేలో నిల్వ చేయకూడదు.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

అపరాలలో పల్లాకు తెగులు

ఖరీఫ్‌లో ప్రస్తుతం అపరాల పంట పూతదశలో ఉంది. ఈ సమయంలో అధిక ఉష్ణోగ్రత, వర్షాభావ పరిస్థితుల వలన పెసర పంటను రసంపీల్చే తెల్లదోమ ఆశించిందని, ఈ పురుగుల వలన అక్కడక్కడ పల్లాకు తెగులు కనిపిస్తుంది.



పల్లాకు తెగులు సోకిన పైరు

తెల్లదోమ: తల్లి, పిల్ల పురుగులు ఆకులు అడుగు భాగాన చేరి రసం పీల్చడం వలన మొక్క ఎదుగుదల తగ్గిపోతుంది. ఇది మొక్క తొలిదశలో అధిక నష్టం కలుగచేస్తాయి. ఈ తెల్లదోమ పల్లాకు తెగులు వ్యాప్తిలో కీలకపాత్ర పోషిస్తాయి. దీని వలన మొక్కల ఆకులు పసుపురంగుకు మారి, ఎదుగుదల లేక పూత, కాత మందగిస్తుంది. పొలమంతా పసుపు రంగుకు మారుతుంది.

నివారణ: పల్లాకు తెగులు సోకిన మొక్కలను పీకి పొలం బయటికి చేర్చి తగులబెట్టడం ద్వారా ఈ తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చు. పసుపు రంగు జిగురు డబ్బాలను పొలంలో ఉంచి పురుగు ఉధృతి గమనించి తగిన చర్యలు చేపట్టాలి. పురుగు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు వేప కషాయం 5 శాతం ద్రావణం పిచికారి చేయాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నపుడు 300 మి.లీ. క్వినాల్‌ఫాస్ లేదా 400 మి.లీ. ట్రైజోఫాస్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలి. పొలంలోనూ గట్ల పైన కలుపు లేకుండా చూడాలి. మెట్ట పెసరలో నేల తేమ తగ్గిన వెంటనే అంతరకృషి చేయాలి.

హన్వాడ మండలం షేక్‌పల్లిలో కూలి డబ్బు గురించి ఎంపీడీవోను అడుగుతున్న కూలీలు



ఉపాధి పనులకు కూలీల కొరత

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన కృష్ణయ్యకు మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో అయిదు ఎకరాల పొలం ఉంది. ఉద్యాన పంటల ఏర్పాటుకు ఉపాధి హామీ పథకంలో దరఖాస్తు చేసుకున్నారు. గత నెల 450 మామిడి మొక్కలకు అనుమతి లభించింది. పొలంలో గుంతలు తీయడానికి ఉపాధి కూలీలు రావడం లేదు. దీంతో నెల రోజుల నుంచి మొక్కలు నాటలేకపోతున్నారు. హన్వాడ మండలం ఇబ్రహీంబాద్‌కు చెందిన రైతు వెంకట్‌రెడ్డికి అయిదు ఎకరాల పొలం ఉంది. అందులో 500 మామిడి మొక్కలు నాటడానికి మూడు నెలల కిందట ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయ్యాయి. ఉపాధి పనులకు కూలీలు రాకపోవడంతో మొక్కలు నాటడానికి అవసరమైన గుంతలు తీసే దిక్కులేకుండా పోయింది.

- న్యూస్‌టుడే, పాలమూరు

- ఉద్యాన పనులకు ఆటంకం
- కూలి డబ్బు రాక ఆసక్తి చూపని కూలీలు
- పేరుకుపోయిన బకాయిలు రూ.24 కోట్లు

ఉన్న గ్రామాల్లోనే కూలీలకు పనులు చూపుతూ.. వారికి జీవనోపాధి కల్పించడం కోసం చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారుతోంది. అధికారుల తీరు, చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడం, నెలల తరబడి బకాయిలు చెల్లింపులు లేకపోవడం తదితర కారణాలతో కూలీలు పనులకు ఆసక్తి చూపడం లేదు. వర్షాల్లేక వ్యవసాయ పనులు లేని పరిస్థితిలో కూడా ఉపాధి పనులకు కూలీల కొరత ఏర్పడింది. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లాలోని 25 మండలాల పరిధిలో 468 గ్రామ పంచాయతీల నుంచి 15,143 మంది కూలీలు మాత్రమే ఉపాధి హామీ పనులకు వస్తున్నారు. నాలుగు నెలల నుంచి చేసిన పనులకు కూలి డబ్బు చెల్లించడం లేదు. కూలీల కొరతతో ఆ శాఖ అధికారులు లక్ష్యాలు సాధించడంలో పూర్తి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మూడు శాతం కూలీలు మాత్రమే హాజరు..: మహబూబ్‌నగర్ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2,70,268 జాబ్ కార్డులు ఉన్నాయి. 5,82,793 మంది కూలీలు నమోదై ఉన్నారు. వారిలో కేవలం మూడు శాతం మంది మాత్రమే ఉపాధి పనులకు హాజరవుతున్నారు. 2017-18 ఏడాదికి సంబంధించి రూ.221 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.73 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇంకా ఏడు నెలల కాలంలో రూ.150 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. ఎక్కువ మంది కూలీలు మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లోనే వస్తారు. మిగతా రోజుల్లో వ్యవసాయ పనులు ఉండటంతో కూలీలు తక్కువగానే వస్తుంటారు. అనుకున్న దానికంటే కూడా తక్కువ మంది కూలీలు పనులకు వస్తున్నారు.

రెండు మండలాల్లోనే వెయ్యి మంది..: మహబూబ్‌నగర్ అర్బన్ మండలం తప్ప మిగతా 25 మండలాల్లో పనులకు హాజరవుతున్న కూలీల శాతం చాలా తక్కువగా ఉంది. రెండు మండలాల్లో మాత్రమే వెయ్యి మందికి పైగా కూలీలు వస్తున్నారు. మక్తల్ మండలంలో 1,332, మద్దూర్ మండలంలో 1,019 మంది ఉపాధి పనులకు వస్తున్నారు. మిగిలిన మండలాల్లో వందల్లోనే ఉంటున్నారు.

భారీగా పేరకపోయిన బకాయిలు..: ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు నాలుగు నెలల నుంచి రూ.24 కోట్ల బకాయిలు పేరుకు పోయాయి. వాస్తవంగా ప్రతి 15 రోజులకు ఒకసారి కూలి డబ్బు చెల్లించాలి. అలాంటిది నెలల తరబడి ఇవ్వడం లేదు. దీంతో కూలీలు పనులకు రావడం లేదు. కొన్ని ప్రాంతాలలో ఎంపీడీవోలను, ఏపీవోలను, క్షేత్ర సహాయకులను కూలీలు నిలదీస్తున్నారు.

పూర్తి తక్కువగా కూలీలు వస్తున్న మండలాలు ఇవీ..

మండలం	జాబ్‌కార్డులు	నమోదైన కూలీలు	పనులకు వస్తున్నది
మహబూబ్‌నగర్	11,335	21,715	335
కోస్గి	14,091	32,374	372
జడ్చర్ల	14,384	27,358	390
నవాబుపేట	13,903	27,195	398
భూత్పూర్	8,609	17,047	483
చిన్నచింతకుంట	10,296	21,758	490



దామరగిద్దలో ఉపాధి పనులను గుర్తిస్తున్న సిబ్బంది

మే నుంచి ఇవ్వడం లేదు..: ఉపాధి పనులు చేసినా సకాలంలో కూలి డబ్బు చెల్లించడం లేదు. మాకు నాలుగు నెలల నుంచి చేసిన పనికి కూలి ఇవ్వడం లేదు. కుటుంబాలు ఎట్లా బతకాలి?. కూలీ పనులు చేస్తేనే ఇల్లు గడిచే పరిస్థితి మాది. ఉపాధి పనులపైనే ఆధారపడి ఉన్నాం. అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకు వస్తున్నాం. 15 రోజులకు ఒకసారి కూలి చెల్లిస్తే బాగుంటుంది.

- అస్లీబాయ్, షేక్‌పల్లి, హన్వాడ మండలం


పది రోజుల్లో వస్తాయి...: కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు విడుదల చేసింది. అవి రాష్ట్రానికి వచ్చాయి. పది రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని విడుదల చేస్తుంది. అవి రాగానే కూలీలకు బకాయిలు అందిస్తాం. కూలీలకు సంబంధించిన ప్రతి పైసా వారి ఖాతాలో జమ చేస్తాం. కొంత ఆలస్యమైంది వాస్తవమే. కూలీలు బెంగపెట్టుకోవాల్సిన అవసరం లేదు. ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి.

- జగదీశ్వర్‌రెడ్డి, డీఆర్‌డీవో, మహబూబ్‌నగర్

సెమిస్టర్ విధానంపై అవగాహన కల్పించాలి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో సైతం సెమిస్టర్ విధానం అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ సమన్వయకర్త మంజుల కోరారు. ఆదివారం కళాశాలలో అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని విశ్వవిద్యాలయం అమలు చేస్తోందన్నారు. ఈ విధానం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. డిగ్రీ మొదటి సంవత్సరంలోనే బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ విధానం ద్వారా విద్యార్థులకు సిలబస్ భారం తగ్గనుందని అన్నారు. ఏడాదికి బదులు ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఫలితంగా సబ్జెక్టులను లోతుగా అధ్యయనం చేసేందుకు వీలు ఉంటుందని అన్నారు. విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన బోధన అందించాలని అధ్యాపకులను కోరారు.

రాష్ట్రంలో పార్టీకి ఆదరణ : భాజపా



వెంకట్‌రెడ్డికి భాజపా సభ్యత్వం ఇస్తున్న పద్మజారెడ్డి

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : తెలంగాణలో భాజపాకు ఆదరణ పెరుగుతోందని పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణలో క్రమక్రమంగా ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అధినాయకత్వం పార్టీ పటిష్ఠతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. దేశ సమైక్యతకు పాటుపడుతూ కేంద్రంలో స్వచ్ఛమైన పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి అన్ని ప్రాంతాల్లో ఆదరణ లభిస్తోందన్నారు. అనంతరం పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పి.వెంకట్‌రెడ్డి, ప్రకాశ్‌లకు పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగురావు నామాజీ, సంపర్క్ అభియాన్ రాష్ట్ర ఛైర్మన్ కొండన్న, పడాకుల బాలరాజు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు, కె.శ్రీనివాసులు, ప్రభాకర్, అనంతరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

నీరు, నిర్వాసితుల సమస్యలపై నేడు ఐకాస ధర్నా

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : సాగునీరు, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ రాజకీయ ఐకాస ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు ఐకాస జిల్లా సహ అధ్యక్షులు నర్సింహయ్య, సాయిబాబా, బాలకిషన్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కృష్ణా నదిలో జిల్లాకు న్యాయంగా రావాల్సిన నీటి వాటాను ఇవ్వాలని అన్నారు.

ధర్నాకు తెదేపా మద్దతు

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : తెలంగాణ అధ్యయన కమిటీ, తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న 'నీళ్ల కోసం- నిర్వాసితుల కోసం' ధర్నాకు తెదేపా మద్దతు తెలుపుతున్నట్లు ఉమ్మడి జిల్లా తెదేపా కన్వీనర్ బక్కని నర్సింహులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐక్య కార్యాచరణ సమితి, ప్రతిపక్షాలు చేపడుతున్న ధర్నా కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సామూహిక సెలవుకు బీటీఏ మద్దతు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : కాంట్రిబ్యూటరీ పింఛను విధానం రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించే సామూహిక సెలవు కార్యక్రమానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బహుజన ఉపాధ్యాయ సంఘం (బీటీఏ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్, శ్రీనివాసచారి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అయిదు సంవత్సరాలు పదవిలో ఉండే ఎమ్మెల్యేలకు పింఛను ఇస్తున్న ప్రభుత్వం.. జీవిత కాలం సేవలు అందించే ఉద్యోగుల గురించి ఎందుకు ఆలోచించడం లేదని వారు ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులకు లేని విధానం ఉద్యోగులకు ఎందుకు పెట్టారని అన్నారు. ఉద్యోగులకు పింఛను అనేది హక్కని, ప్రభుత్వం వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పింఛను విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

కుల నిర్మూలనకు కృషి చేయాలి

పాలమూరు అధ్యయన కమిటీ అధ్యక్షుడు ఆచార్య హరగోపాల్

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : సమాజంలో కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాలమూరు అధ్యయన కమిటీ జిల్లా అధ్యక్షుడు ఆచార్య హరగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో కనకాచారి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళిత, విప్లవ ఉద్యమాలకు సంబంధించిన స్వానుభవాలను వివరించారు. విప్లవం అంటే మనమంతా మారడమే అన్నారు. కనకాచారి అమరత్వం మనకు స్ఫూర్తి కావాలన్నారు. విరసం నాయకురాలు రుక్మిణి మాట్లాడుతూ.. సమాజంలో కులాన్ని కూకటి వేళ్లతో పెకలించాలన్నారు. ఆత్మగౌరవం కోసం, అంటరాని తనాన్ని భరించలేక దళితులు నినదిస్తుండటంతో వారిపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజం కులాన్ని తీవ్రమైన సమస్యగా తీసుకోవాలని కోరారు. హిందూత్వ శక్తులు సాంస్కృతిక దాడితో మొత్తం సమాజాన్ని తమ అదుపులోకి తీసుకుంటున్నాయని, కుల నిర్మూలనతోనే ఇలాంటి వాటికి అడ్డుకట్ట పడుతుందన్నారు. నల్లమల మహా ఉద్యమంలో అనేక మందిని అణచివేశారని అన్నారు. కనకాచారి సతీమణి సరోజ, ట్రస్టు నిర్వాహకులు రాఘవాచారి, వామన్‌కుమార్, నర్సయ్య, ప్రజా సంఘాల నాయకులు కనకాచారి చిత్రపటానికి నివాళి అర్పించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆచార్య హరగోపాల్

కన్నుల పండువగా చాతుర్మాస్య దీక్ష శోభాయాత్ర



శోభాయాత్రలో పాల్గొన్న భక్తజనం



ఊరేగింపు ముందు మహిళల కోలాటం



ఏనుగుపై ఊరేగుతున్న సత్యాత్మతీర్థ శ్రీపాదుల స్వామీజీ

మహబూబ్‌నగర్ (సాంస్కృతికం), న్యూస్‌టుడే : చాతుర్మాస్య దీక్షలో భాగంగా ఆదివారం సాయంత్రం పాలమూరు పట్టణంలో నిర్వహించిన శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. మెట్టుగడ్డ పారిశ్రామికవాడలోని ఉత్తరాది మఠంలో సత్యాత్మతీర్థ శ్రీపాదుల స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్ర మొదలయింది. మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు హైదరాబాదు, రాయచూరు, కర్ణాటక రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి బ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మెట్టుగడ్డ, వెంకటేశ్వర కాలనీ మీదుగా పద్మావతి కాలనీలోని అనంతలక్ష్మి గార్డెన్ వరకు శోభాయాత్ర కొనసాగింది. స్వామీజీని ఏనుగుపై ఊరేగించారు. పలు భజనమండళ్లు, మహిళలు, చిన్నారులు కోలాటం వేస్తూ అలరించారు. మేళతాళాలు మోగుతుండగా కళాకారుల ఆటపాటలు.. భజన సంకీర్తనల మధ్య ఊరేగింపు సాగింది. అనంతరం అనంతలక్ష్మి గార్డెలో స్వామీజీ ప్రవచనమిచ్చారు. ధర్మపరిరక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చాతుర్మాస్య దీక్ష నిర్వహణ కమిటీ, విశ్వమధ్వ మహాపరిషత్, బ్రహ్మణ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు మాచారానికి యూఎన్ ఉమెన్ ప్రాజెక్టు డైరెక్టర్ రాక

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : మహిళా సుస్థిర సాధికారత ప్రాజెక్టు (యూఎన్ ఉమెన్) పైలట్ గ్రామ పంచాయతీ అయిన జడ్చర్ల మండలం మాచారంలో సోమవారం గ్రామజ్యోతి కార్యాచరణ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జడ్పీ శిక్షణ మేనేజరు వెంకటయ్య ఆదివారం తెలిపారు. ఈ శిక్షణకు యూఎన్ ఉమెన్ ప్రాజెక్టు రాష్ట్ర డైరెక్టర్ రాజేశం హాజరై ప్రాజెక్టు విషయాలు, మహిళా సాధికారత, లింగ ప్రతిస్పందిత పాలన అంశాలపై వివరిస్తారన్నారు.

సంచార జాతుల సమస్యల పరిష్కారానికి కృషి

రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు డా.ఆంజనేయగౌడ్

గాంధీచౌక్(గద్వాల), న్యూస్‌టుడే : సంచార జాతుల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు డా.ఆంజనేయగౌడ్ అన్నారు. ఆదివారం గద్వాల పట్టణంలోని స్థానిక వాల్మీకి భవనంలో ఏర్పాటుచేసిన సంచార జాతుల విముక్తి దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంచార జాతులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి చట్టాన్ని వర్తింపజేయాల్సిన అవసరం ఉందన్నారు. సంచార జాతులను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం, రాయితీలు కల్పించడం, స్థిర నివాసం కల్పించడం, రిజర్వేషన్లు, రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించడంలో గత పాలకులు విఫలమయ్యారని తెలిపారు. అన్నివర్గాలు అభివృద్ధి ఫలాలు అందుకోవాలని, బంగారు తెలంగాణలో భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఏర్పడిన తరువాత జీవో నెం. 9 ద్వారా ఈ సంచార జాతులను ఎలా గట్టెక్కించొచ్చు, రిజర్వేషన్ ఎట్లా కల్పించవచ్చో సవివరమైన నివేదికను అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించినట్లు చెప్పారు. సాధ్యమైనంత త్వరలో ఈ సంచార జాతులకు న్యాయం జరిగేలా కమిషన్ శాస్త్రీయ నివేదికను ప్రభుత్వానికి అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల వ్యవస్థాపక అధ్యక్షుడు నరేందర్, రాష్ట్ర అధ్యక్షుడు వెంకటనారాయణ, జిల్లా అధ్యక్షుడు బొప్పల శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల కుమార్, సామాజికవేత్త దాసరి కళాదాసరి రంగ, జిల్లా ఇన్‌ఛార్జి చెన్నయ్య, వివిధ కుల సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయగౌడ్

జూరాలకు స్వల్పంగా పెరిగిన వరద

ధరూర్, న్యూస్‌టుడే : జూరాల జలాశయానికి వస్తున్న వరద నీటి ప్రవాహం స్వల్పంగా పెరిగింది. శనివారం 1,445 క్యూసెక్కుల వరకే వస్తున్న వరద ప్రవాహం ఆదివారం ఉదయానికి 2,210 క్యూసెక్కులకు పెరిగింది. జూరాల అధికారుల సమాచారం మేరకు.. జలాశయం నుంచి కుడి, ఎడమ కాల్వల కింద ఆయకట్టు కోసం 2,025 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జలాశయంలో నీటినిల్వ కూడా 5.98 టీఎంసీల మేర ఉంది. ఆల్మట్టి జలాశయానికి కూడా వరద నీటి రాక పెరిగింది. జలాశయంలోకి 17,886 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి కేవలం 8,106 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. నారాయణ్‌పూర్ జలాశయంలోకి 6,146 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. పంట కాల్వలకు 10,895 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆల్మట్టిలో 122.80 టీఎంసీలు, నారాయణ్‌పూర్‌లో 33.55 టీఎంసీల మేర గరిష్ఠ స్థాయి నీటి నిల్వ ఉంది.

కవి సుబ్బయ్యకు రాష్ట్ర స్థాయి పురస్కారం ప్రదానం



అవార్డును అందుకుంటున్న కవి సుబ్బయ్య

కందనూలు, న్యూస్‌టుడే : నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామానికి చెందిన సుబ్బయ్య ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య కళావేదిక- 2017 రాష్ట్ర స్థాయి వార్షిక పురస్కారాన్ని అందుకొన్నారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ ఘంటా చక్రపాణి ఈ అవార్డుతోపాటు రూ. 51 వేలను సుబ్బయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఘంటా చక్రపాణి మాట్లాడుతూ తెలంగాణ సాధన సమయంలో, బంగారు తెలంగాణ నిర్మాణంలో కవి సుబ్బయ్య రచిస్తున్న కవితలు చిరస్థాయిలో నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్మాత నర్సింగరావు, రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్, వేణుగోపాల్, వెన్నెల సాహిత్య అకాడమీ ప్రతినిధులు దినకర్, రవిప్రకాష్, నిరంజన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తండాలను పంచాయతీలుగా గుర్తించాలి

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : తండాలను గ్రామ పంచాయితీలుగా గుర్తించాలని లంబాడ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాము నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. లంబాడలకు ఉపాధి కల్పించకపోవటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రుణాలు, పింఛన్లు, రెండు పడక గదుల ఇళ్లలో గిరిజనులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. సమావేశంలో లంబాడ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను నాయక్, నాయకులు రాజు, రవి, గోపాల్, చందూలాల్ తదితరులు పాల్గొన్నారు.